17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
బుధవారం | 20 డిసెంబరు 2023 | పేజీలు 13


### ప్రజాభివృద్ధి కోసం
# సూపర్ సిక్స్ పథకాలు
## జేసీ అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్ :**
పట్టణం లోని 20,21వార్డు నందు కృష్ణాపురం రోడ్డు నందు జేసీ అస్మిత్ రెడ్డి మంగళవారం పర్యటించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా మున్సిపల్ కౌన్సిలర్, జనసేన పార్టీ నాయకులు తో కలసి వార్డులో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మహా శక్తి పథకం కింద ఒక మహిళకు 18సం"నుండి 59సం" వరకు సంవత్సరానికి 15వేలు , యువతకు నిరుద్యోగ భృతి కింద ప్రతి నెల 3వేల రూపాయలు, చదువుకునే ప్రతి బిడ్డకు తల్లి కి వందనం ద్వారా 15వేలు రూపాయలు, మహిళలకు ఉచిత ప్రయాణం, మరికొన్ని ప్రజాభివృద్ధి కోసం ఉపయోగపడే సూపర్ సిక్స్ పథకాలను ప్రజల కు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజా సమస్యల పరిష్కారం కావాలన్నా చంద్రన్న రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ సరస్వతి, విజయకుమార్, తలారి అరుణ, రమాదేవి, రసూల్ బి,సుశీలమ్మ, లక్ష్మీదేవి ,శేక్షావలి, బింగి ప్రభాకర్, మరియు జనసేనపార్టీ పట్టణ అధ్యక్షుడు నర్సింహ అచారి, తెలుగుదేశం పార్టీ నాయకులు , జనసేనపార్టీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### పేద ప్రజల్లో
# 'కోటి' సూర్యకాంతులు !





## తండ్రి ఆశయమే లక్ష్యంగా సేవా గుణంలో పరితపిస్తూ...

- దాన ధర్మాల్లో ముందు వరసలో 'కోటి' కుటుంబం
- పదవులెన్ని వరించిన హుందాగా వ్యవహరించడమే వారి నైజం
- రాజకీయాల్లో 40 ఏళ్లుగా సుస్థిర స్థానం
- వైయస్ కుటుంబంతో విడదీయరాని బంధం
- పాలకునిగా సేవ చేసేందుకు నేను సైతం అంటూ....
- నిస్వార్థ రాజకీయాల్లో రాణిస్తున్న కోటి సూర్య ప్రకాష్ బాబు

మానవసేవే మాధవసేవ ఈ సూక్తిని అక్షరాల పుణికి పుచ్చుకుంటోంది 'కోటి' కుటుంబం. ఈసేవాగుణం ఈనాటిది కాదు... గత 50 సంవత్సరాలుగా ఆ కుటుంబం పేదల సేవే లక్ష్యంగా ఆ కుటుంబం చేస్తున్న సహకారం మరువలేనిది. ఒక్క ధర్మవరం నియోజకవర్గమే కాదు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బత్తలపల్లి కోటి కుటుంబం పేరు వినని వారుండరనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. వైయస్ కుటుంబంతో కోటి కుటుంబానికి విడదీయరాని బంధం ఉంది. వైయస్ రాజారెడ్డి, వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంట నడుస్తూ ఆ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలుస్తున్నారు.

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ :**
ఒకవైపు నిస్వార్థమైన రాజకీయాలు చేస్తూనే మరోవైపు పేద ప్రజల కోసం వారి సంక్షేమం కోసం ఆ కుటుంబం చూపుతున్న ప్రేమ ఆప్యాయతలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయి. పేదల కష్టాలను తమ కష్టాలుగా భావించి వారి కన్నీళ్లు తుడుస్తూ వారి భవిష్యత్తుకు తమ వంతు కృషి చేస్తూ వారి మనసులను చూరగొంటుంది వారి కుటుంబం. పేదల కోసం జోలి పట్టి కూడా వారికి అండగా నిలిచిన కాలాలు కూడా లేకపోలేదు. పేదల కోసం తమ సొంత ఆస్తులను కూడా అమ్మేసి వారికి అండగా నిలిచిన కుటుంబం ఉందంటే అది ఒక్క కోటి కుటుంబమేనని చెప్పొచ్చు. సేవలు, దాన ధర్మాలు తండ్రుల కాలం నుండి అలవర్చుకుంటూ వస్తున్నారు. పేదల పక్షాన నిలిచిన తండ్రి కోటి రాముడు ఆశయ సాధనే ఆయన తనయుడు సైతం పేదల కోసం ఎన్నెన్నో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ పేదల మనసులను గెలిచారు. ఆ సేవకుడే బత్తలపల్లికి చెందిన కోటి రాముడు తనయుడు కురుబ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కోటి సూర్య ప్రకాష్ బాబు.

మిగతా 04 ▸▸



ఉరవకొండ హంద్రీనీవా కాలువ వద్ద రైతులతో కలిసి ఎమ్మెల్యే కేశవ్ ఆందోళన

### జీబీసీ ఆయకట్టు
# రైతును ఆదుకోవాలి
## ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



- అనంతపురం, బళ్లారి జాతీయ రహదారిపై మూడు గంటలకు పైగా బైఠాయింపు
- రోడ్డు పొడవునా ఆగిన వాహనాలు... స్తంభించిన రాకపోకలు
- ఎమ్మెల్యే కేశవ్ అరెస్టు క్రమంలో తీవ్ర ఉద్రిక్తత

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అధికార పార్టీ కను సన్నుల్లో హంద్రీనీవా కాలువ నుంచి కృష్ణా జలాలు చిత్తూరు జిల్లా పుంగనూరు ప్రాంతానికి తరలిపోతున్నాయని, ఇక్కడ తుంగభద్ర ఎగువ కాలువ అనుసంధానంగా ఉన్న గుంతకల్లు బ్రాంచి కెనాల్ కింద వేలాది ఎకరాల్లో రూ కోట్ల పెట్టుబడులు వెచ్చించి పంటలు సాగు చేశారని, తీవ్ర వర్షాభావంతో తుంగభద్ర జలాలు ఆగిపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, హంద్రీనీవా నుంచి కనీసం ఒక్క తడి కృష్ణా జలాలు అందించి

03

### శభాష్ దీపికమ్మ...
# నీ ఆదేశాలు అద్భుతం..?



## కల్లు మత్తుపై ఉక్కుపాదం..

- 10రోజులుగా కల్లు దుకాణాలు బంద్..
- పురం చరిత్రలోనే మొదటిసారి..

- ఆనందం వ్యక్తం చేస్తున్న పేద కుటుంబాలు..
- పల్లెల్లో హారతులు ఇవ్వడానికి సిద్ధమైన మహిళలు..



**లేపాక్షి మేజర్ న్యూస్:**
పచ్చని పల్లెల్లో పేద కుటుంబాల మధ్య ఇష్టారాజ్యంగా అక్రమ దుకాణాలు ఏర్పాటు చేసి కూలినాలి చేసుకొనే కుటుంబాల ఆరోగ్యాలపై కల్తీకల్లు మత్తు చెల్లుతున్న నిర్వాహకులపై దుకాణాలు మూసివేయాలని హిందూపురం ఇన్చార్జి దీపిక ఆదేశించడంతో సంబంధిత అధికారులు కల్లు దుకాణాలపై ఉక్కు పాదం మోపి విక్రయాలను అడ్డుకున్నట్టు మండల వ్యాప్తంగా దుకాణాలను మూసివేయించినట్టు విశ్వసనీయ సమాచారం. అయితే లేపాక్షి మండల వ్యాప్తంగా 12 పంచాయతీ పరిధిలో దుకాణా అనుమతులు లేకపోయినా కల్లు అమ్మకాలు పెద్ద ఎత్తున జరుగుతుండడంతో కొంతమంది స్థానిక నాయకుల బలాన్ని అందిపుచ్చుకొని ఇష్టానుసారంగా దుకాణాలు నిర్వహిస్తుండడంతో. కల్లు వ్యాపారులు కొంత మంది వారికి వారే గొడవలు పడడం

02

## కోవిడ్ 19, కొత్త రూపాంతరం మీద సంసిద్ధత

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు వారి ఆధ్వర్యంలో కోవిడ్ 19 కొత్త రూపాంతరం మీద సంసిద్ధత గురించి సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి అన్ని విభాగాల విభాగాధిపతులు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో అన్ని విభాగాల నుంచి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగినది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా 30 పడకల ఐసోలేషన్ వార్డుని గుర్తించడం జరిగినది. కోవిడ్ వ్యాధికి అవసరమైన ఎన్ 95, మాస్కులు, సర్జికల్ మాస్కులు, శానిటైజర్స్, మందులు సిద్ధంగా ఉంచమని సూచించడం జరిగినది. ముందు జాగ్రత్త చర్యగా వెంటిలేటర్లు మరియు ఆక్సిజన్ అందుబాటులో ఉంచుకోమని చెప్పడం జరిగినది. ఛాతి విభాగాధిపతి డాక్టర్ రామస్వామిని నోడల్ ఆఫీసర్ గా నియమించడం జరిగినది.

## బీరువా పగలగొట్టి నగదు, బంగారు ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నరసాపురం గేట్ వద్ద సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు శంకర్ గౌడ్ ఇంటిలో బీరువాను పగలగొట్టి 30వేల నగదు ఒకటిన్నర తులం బంగారు దోచుకెళ్ళారు. ఇది గమనించిన బాధితుడు పోలీస్ లకు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఫిర్యాదు మేరకు వివరాలు నరసాపురం గేట్ వద్ద హోటల్ పెట్టుకుని ఉండేవారు, నరసాపురం గ్రామంలో కొత్త ఇల్లు నిర్మిస్తుండగా కుటుంబ సభ్యులు అక్కడి కెళ్ళారు. కుటుంబ సభ్యులు ఉదయం వచ్చి చూడగా బీరువా తెరచివుండడంతో పోలీసులకు సమచారం ఇవ్వడం జరిగిందని, ఎఎస్సై దేవదాస్ పరిశీలించి క్లూస్ టీం తో విచారణ చేయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై శివ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## గౌరసంద్ర మారెమ్మ దేవత హుండీ లెక్కింపు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గౌరుసంద్ర మారమ్మ దేవత ఆలయం నందు మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరసంద్ర మారెమ్మ దేవాలయంలో 9నెలలో హుండీలోకి భక్తాదులు సమర్పించిన కానుకలను ఆలయ కమిటీ సభ్యులు లెక్కించగా నగదు 20,446 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని ఆలయ అభివృద్ధికి ఉపయోగిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ రవీంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ రామేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి కురుబకల్లప్ప, గాజుల రాము, తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహా పడిపూజ కార్యక్రమం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోనీ అశోక్ నగర్‌లో హరిహర దేవాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని 20 న సాయంత్రం ఐదు గంటలకు శబరిమల మున్ మేల్ శాంతి బ్రహ్మశ్రీ దామోదరన్ పొట్టే స్వామి అమృత హస్తములతో 36 కలశములతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతోందని, శబరిమల మున్ మేల్ శాంతి ఆధ్వర్యంలో జరిగే ఈ అతిపెద్ద మహా పడి పూజ కార్యక్రమం లో బజన, కలశ పూజ, పడిపూజ ఆనంతరం 9 గంటలకు బిక్ష కార్యక్రమం ఉంటుందనీ పలువురు అయ్యప్ప స్వాములు తెలిపారు. భక్తదులు, అయ్యప్ప స్వామి,శివ స్వాములు, భవాని అన్ని మాలా ధారణ స్వాములు విచ్చేసి అయ్యప్ప స్వామి కృప కు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాఘవేంద్ర స్వామి,రాజా రమేష్ స్వామి, బోగ్గరపు రవీంద్ర స్వామీ,ముడియం మణికంత స్వామీ, కేశవరెడ్డి స్వామీ, సాయి నారాయణ స్వామీ,లక్ష్మీనారాయణ స్వామీ, కాటమయ్య స్వామి పాల్గొన్నారు.

## పప్పుశనగ పంట పరిశీలన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రైతులు తాము సాగుచేసిన పప్పు శనగ పంటను వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మాత్రమే అవసరమైన మోతాదులో పురుగు మందులను వాడి పంట దిగుబడులను పెంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి శుభకర్, విజిలెన్స్ ఏవో వాసు ప్రకాష్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని లత్తవరం గ్రామానికి చెందిన రైతులు సాగుచేసిన పప్పు శనగ పంటలను వారు పరిశీలించారు. రైతులు బోయ వేణుగోపాల్, ఎం. సుకన్య గ్రామ పరిధిలోని తమ నల్ల రేగడి పొలాల్లో సాగుచేసిన పప్పు శనగ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శుభకర్ మాట్లాడుతూ పంటలు బెట్ట పరిస్థితుల నుంచి కాపాడుకునేందుకు వ్యవసాయ సిబ్బంది నుంచి అవసరమైన సలహాలు సూచనలు పాటించాలన్నారు. మోతాదుకు మించి పురుగుమందులు వాడితే పంట దిగుబడి కోల్పోయే పరిస్థితి ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి కే సిబ్బంది గోపాల్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

## ఉర్దూ గజల్ ఖవ్వాలి పోస్టర్లు ఆవిష్కరణ



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** అనంత నగరం లోని జిల్లా పరిషత్ సమీపంలో నిర్వహించనున్న గజల్ ఖవ్వాలి పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమం ను మంగళవారం మధ్యాహ్నం స్థానిక ఈద్గా మసీదు లోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహమ్మద్ నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం,జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగాజ్ ఘర్ రిజ్వాన్, జిల్లా వైఎస్ఆర్సీపీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు సైపుల్ల బెగ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం సమీపంలో బుధవారం(20-12-2023) రాత్రి 7 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉర్దూ భాషాభి వృద్ధి, మైనార్టీల సంక్షేమ పథకాల అమలు, జాతీయ సమైక్యత, మతసామరస్యం, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఇంటర్నేషనల్ ఖవ్వాల్ జనాబ్ హంసర్‌హయాత్, మజహర్ హయాత్, రేడియో టీవీ సింగర్స్ నిజామీ సోదర బృందం ఢిల్లీ నుంచి పాల్గొనడం జరుగుతుందన్నారు. వీరితోపాటు జనాబ్ పైసల్ ఖాద్రి ఖవ్వాల్ మహారాష్ట్రలోని నాగపూర్ నుంచి ప్రత్యేకంగా విచ్చేస్తారన్నారు. ఉర్దూ భాషాభిమానులు, కవులు, రచయితలు, ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర స్థాయి గజల్ ఖవ్వలి కార్యక్రమం ను అనంత లో నిర్వహించడం గర్వకారణం అని అన్నారు. కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాబా ఫక్రుద్దిన్, వైఎస్సార్సీపీ నేతలు షెక్షా వలి, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలపై అవగాహన



**యాడికి, మేజర్ న్యూస్ :** కేంద్ర పథకాలపై మంగళవారం గుడిపాడు గ్రామంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏవో నాగేశ్వర్ రెడ్డి, బిజెపి మండల కన్వీనర్ పొట్టే గంగాధర్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలు అందుతున్నాయా లేదా ఒకవేళ లేకపోతే మా దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. పథకం ద్వారా ప్రజలకు అందుతున్నాయని పథకాల పేర్ల అనంతరం కేంద్రం నిధుల ద్వారానే పథకాలు అందుతున్నాయని గుడిపాడు గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి సర్పంచ్ సావిత్రమ్మ, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## శభాష్ దీపికమ్మ.. నీ ఆదేశాలు అద్భుతం..?

మొదటి పేజీ తరువాయి

తెలుసుకున్న అధికార పార్టీ నాయకులు పురం ఇంచార్జ్ వద్ద పంచాయతీ పెట్టగా ప్రజా ఆరోగ్యాన్ని దెబ్బతీసే దుకాణాలు మన ప్రాంతంలో ఎందుకని పేద ప్రజలను వారి కష్టాన్ని విచ్చలవిడిగా దోచుకోవడం దారుణమని, అలాంటి పేదలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నట్టు. వెంటనే ఆ దుకాణాలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.

## అవ్వ.. పింఛన్లు అందుతున్నాయా..? వాలంటీర్లు మీ ఇంటి వద్దకు వస్తున్నారా?

- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హర్షవర్ధన్ రెడ్డి



**యాడికి, మేజర్ న్యూస్ :** అవ్వ పింఛన్లు అందుతున్నాయా అంటూ మంగళవారం తాడిపత్రి ఇంచార్జ్ హర్షవర్ధన్ రెడ్డి వృద్ధులను ఆప్యాయంగా పలకరించారు. మంగళవారం మండల వైఎస్ఆర్ నాయకులతో కలిసి వివిధ కాలనీలో ఆయన పర్యటించారు. ప్రతి ఇంటింటికి తిరిగి వృద్ధులను పెన్షన్ వస్తుందా లేదా మీ వాలంటర్లు ప్రభుత్వ పథకాల గురించి మీకు చెప్తున్నారా, సమస్యలు పరిష్కరిస్తున్నారా లేదా అంటూ హర్షవర్ధన్ రెడ్డి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు రాని వారు ఎవరైనా ఉంటే మా స్థానికంగా ఉండే మా నాయకులకు తెలపాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, వైఎస్ఆర్ సీనియర్ నాయకులు వెంకట్రాంరెడ్డి, బాలా రమేష్ బాబు, బ్రహ్మానందరెడ్డి, ఎంపిటిసిలకు రాజు, తిరుపతి, రామ్మోహన, సోషల్ మీడియా కన్వీనర్ ఫారుక్, వార్డు నెంబర్ రామచంద్ర, కోటవీధి, భాస్కర్ రెడ్డి, డిపుల్ శంకర, కోట చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల 8వ రోజు సమ్మె సందర్భంగా వంటావార్పు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో అంగన్వాడీల సమ్మె సందర్భంగా వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శోభారాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగనవాడిలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు ఇస్తామన్నారు. మినీ వర్కర్లు మెయిన్ వర్కర్లు సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్గ్రేట్ చేస్తామన్నారు. ఇప్పటికీ నాలుగున్నర సంవత్సరం అయినా మాకు ఇచ్చిన హామీ అమలు చేయకుండా మాతో చర్చించకుండా సచివాలయ ఉద్యోగస్తులతో ఉసిగొలిపి సెంటర్లని తాళాలు పగలగొట్టి మా ఉద్యమాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో కూడా అనేక ప్రభుత్వాలు మా మీద గుర్రాలతో తొక్కించి భస్వ వాయువులు ప్రయోగించిన మేం ఆధారం అదరలేదు, బెదరలేదు ఇప్పుడు ఈ ప్రభుత్వం అంగన్వాడీల పట్ల నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తోంది తక్షణమే మాకు ఇచ్చిన హామీల అమలు చేయాలని పెండింగ్ డిఏ టిఏలు, కారుణ్య నియామకాలు చేపట్టాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం కల్పించాలని, మా సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, సిఐటియు మండల కార్యదర్శి వెంకటేష్, లక్ష్మీనారాయణ, రామచంద్ర, చందు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) నాయకులు పద్మావతమ్మ, వనజ, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా చిలమత్తూరు మండలంలో వివిధ సచివాలయంలో ఖాళీగా ఉన్న వాలంటీర్ల పోస్టులను భర్తీ చేయుటకు 16వ నోటిఫికేషన్ ద్వారా అర్హుల నుండి ఈ నెల 19వ తేది నుండి 26వరకు ఆన్‌లైన్ (హెచ్‌టిటిపి://40.81. 241.107/ఏపివాలంటీర్20/) ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చుని, ఆసక్తి కలవారు ఈ క్రింది తెలిపిన సచివాలయంలో వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. చిలమత్తూరు 1 నందు 3, వీరాపురము నందు 1, కోడురు-1 నందు 1 ఖాళీలు వున్నట్లు తెలిపారు. మొత్తం 5 ఖాళీలు ఉండగా వీటికి ఇంటర్వ్యూ తేది త్వరలోనే తెలియజేస్తామని ఎంపిడిఓ తెలిపారు.

## బిజెపి కొత్త సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడిపాడు నిట్టూరు గ్రామంలో మంగళవారం బిజెపి నరేంద్ర మోడీ 2024 కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను మండల అధికారులు ఎంపీడీవో లక్ష్మీనారాయణ, డాక్టర్ ప్రశాంత్, గుడిపాడు విఆర్ఓ భీమారెడ్డి, ఎంఈఓ కాశప్ప, గుడిపాడు సర్పంచ్ సావిత్రి తదితరులు కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆవిష్కరించారు. ఇందులో మండల కన్వీనర్ పొట్టే గంగాధర్ చౌడయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో కుష్టు వ్యాధి అనుమానిత కేసులో గుర్తింపునకు ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనకు సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించి కుష్టు రోగుల గుర్తింపు కార్యక్రమంలో చేపట్టవలసిన చర్యల పై జిల్లా కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. ఈనెల 27 నుంచి జనవరి 12 వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న ఇంటింటా కుష్టు వ్యాధి గుర్తింపులో భాగంగా సర్వేకు సం బంధించిన పనులను వెంటనే ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బృందాలుగా ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆదేశం మేరకు ప్రతి బృందంలో ఆశా వర్కర్, వాలింటరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆడవారిలో కుష్టు రోగులు గుర్తించుటకు ఆశ వర్కర్లను, మగ వారిలో కుష్టు రోగాలను గుర్తించుటకు వాలంటీర్లకు బాధ్యతలు అప్పగించాల్సి ఉంటుందన్నారు. రానున్న జనవరి నుంచి జిల్లాలో ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలోకుష్టు వ్యాధి నిర్మూలనకు సంబంధించిన ఇంటింటా సర్వే కార్యక్రమం అడ్డు రాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశిం చారు. అంగన్వాడి కేంద్రాలు మొదలు ఎస్సీ ,ఎస్టీ ,బీసీ హాస్టలల్లో ముందస్తుగా షెడ్యూలు తయారుచేసుకుని కొత్త కేసులను గుర్తించాలని సూచించారు. కుష్టు వ్యాధులకు సంబంధించి జిల్లాలో పునరావస కేంద్రాలు ఏవైనా ఉన్నాయా అని కలెక్టర్ సంబంధిత శాఖ అధికారుల ద్వారా ఆరా తీశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని దర్శనమల, తాడిమర్రి ,ఎన్పి కుంట, రెడ్డిపల్లి ,కదిరి అర్బన్, ధర్మవరం అర్బన్, బత్తలపల్లి, పరిగి ,గుడిబండ, కల్లుమరి, చౌలూరు, చిలుమత్తూరు ప్రాంతాలలో ఈ వ్యాధి ఒక శాతం కంటే ఎక్కువగా సంక్రమించినట్లు నమోదు కాబడినదని కలెక్టర్ కు తెలిపారు. 1-4-2023 నుంచి నేటి వరకు 100 కొత్త కేసులు నమోదయ్యాయని, రోగులందరికీ కూడా క్రమం తప్పకుండా వైద్య చికిత్సలు నిర్వహిస్తూ మందులను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యాధికి సంబంధించి వయస్సుతో నిమిత్తం లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిపిఎమ్ఓ డా.కు ల్లాయి నాయక్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మి కుమారి, డా. రఘురాం రెడ్డి ఆర్డిటి బత్తలపల్లి),డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్లు వెంకటరమణ ,రెడ్డి కుమార్ రెడ్డి, జిల్లా ప్రజా ఆరోగ్య అధికారిని వీరమ్మ, డెమో బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్ పదో తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సాంఘిక సంక్షేమ శాఖ అనంతపురం జిల్లాలోని హాస్టల్స్ లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు దాత రిపోర్టర్ బి.మల్లేసు రూ.18 వేలు విలువ చేసే 500 నోట్ పుస్తకాలను మంగళవారం సాయంత్రం జిల్లా కార్యాలయంలో జెడి ఎస్.మధుసూదన్‌రావు కు అందజేయడం జరిగింది. బుధవారం లోపు జిల్లాలోని అందరి విద్యార్థులకు ఈ నోట్ పుస్తకాలను అందజేయనున్నారు. అందులో భాగంగా అనంతపురం నగరంలోని ఎస్సీ బాలికల, బాలుర హాస్టల్ లోని పదో తరగతి విద్యార్థులకు జేడి చేతులు మీదుగా నోటు పుస్తకాలను అందజేయడం జరిగింది. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అందరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలనే ముఖ్య ఉద్దేశంతో జేడి పదో తరగతి హాస్టల్ విద్యార్థులకు స్లిప్ టెస్ట్ లు నిర్వహిస్తున్నారు. స్లిప్ టెస్టులకు కావాల్సిన నోటు పుస్తకాలను దాత మల్లేష్ ను అందజేయడం అభినందనీయమని, ఆయన్ను జేడీ అభినందించారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్ల బకాయిలను విడుదల చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల, ఉపాధ్యాయులు పెన్షనర్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కలెక్టరేట్లోని డిఆర్ఓ గాయత్రి దేవికి యుటిఎఫ్ నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ప్రతినెల 1వ తేదీన జీతాలు చెల్లించేలా నిబంధనలు ఉన్నా గత రెండు సంవత్సరాలుగా 15వ తేదీ వరకు కూడా చాలామందికి జీతాలు చెల్లించటలేదనీ, వాటిని వెంటనే విడుదల చేయాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి అరియర్లు రూ. 6246 కోట్లు, పి.ఆర్.సి ముందు కాలం నాటి డిఏ అరియర్లు రూ.1136 కోట్లు, కొత్తగా మంజూరు చేసిన రెండు డిఏ అరియర్లు రూ.2500 కోట్లు, పిఎఫ్ లోన్లు ఫైనల్ పేమెంట్లు రూ. 1000 కోట్లు, సరెండర్ లీవులు తదితర అరియర్లు రూ. 250 కోట్లు, ఫైనల్ పేమెంట్లు రూ.330 కోట్లు వీటన్నింటి మొత్తము రూ.11,462 కోట్లు రూపాయలు బకాయిలు ఉన్నవనీ, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడుతూ డిసెంబర్ 19-21 తేదీలలో జిల్లాలోని అందరు ఎమ్మెల్యేలకు మంత్రులకు వినతి పత్రాలు, డిసెంబర్ 27 తాలూకా డివిజన్ కేంద్రాలలో 6 గంటల ధర్నా, జనవరి 3 జిల్లా కేంద్రంలో 12 గంటల ధర్నా, జనవరి 7 8 రాష్ట్ర కేంద్రంలో 36 గంటల ధర్నా కార్యాచరణ చేపడుతు న్నామని, ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రమణయ్య ఉపాధ్యక్షురాలు సరళ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ ,జిల్లా కార్యదర్శి రఘురామయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు, వివిధ మండలాల నాయకులు గంగాధర్ ,రాజుకుళ్ళయ్ తదితరులు పాల్గొన్నారు.

# జీబీసి ఆయకట్టు రైతును ఆదుకోవాలి

మొదటి పేజీ తరువాయి



రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తెలిపారు. ఉరవకొండ సమీపాన హంద్రీనీవా కాలువ వద్ద అక్కడ ప్రవహించే కృష్ణా జలాలను గుంతకల్ బ్రాంచ్ కెనాల్ కు మళ్లించి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని కోరుతూ ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ రైతులతో కలిసి మంగళవారం అనంతపురం, బళ్లారి జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన బాట పట్టారు. దాదాపు వెయ్యి మంది దాకా వచ్చిన రైతులతో కలిసి కేశవ్ జాతీయ రహదారిని దిగ్బంధించడంతో దారి పొడుగునా వాహనాలు ఆగిపోవడంతో దాదాపు మూడు గంటలసేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. అర్బన్ సీఐ తిమ్మయ్య, ఉరవకొండ రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్ పోలీసులతో కలిసి ఆందోళన విరమించాలని కోరిన ఆయన ససేమిరా అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం హంద్రీనీవా నుంచి కృష్ణా జలాలను మళ్లిస్తామని హామీ ఇచ్చేంతవరకు ఆందోళన విరమించేది లేదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేశవ్ మాట్లాడుతూ జీబీసి కి సాగునీరు ఆగిపోయి 20రోజులు అయింది అన్నారు. జీ బీ సి ఆయకట్టు కింద సుమారు 32వేల ఎకరాల్లో రైతులు వివిధ పంటలు సాగు చేశారని, అందులో 26 వేల ఎకరాల్లో, ఒక ఎకరాకు రూ లక్షకు పైబడి పెట్టుబడులు పెట్టి మిర్చి పంట సాగు చేశారని గుర్తు చేశారు. వర్షాభావంతో హెచ్ ఎల్ సి నుంచి తుంగభద్ర జలాలు ఆగిపోవడంతో పూత, పిందె దశలో ఉన్న మిర్చి పంట ఎండు ముఖం పట్టిందని, దీంతో రూ.300కోట్ల పెట్టుబడును రైతులు నష్టపోయే పరిస్థితి నెలకొందన్నారు. వారం రోజుల్లో నీటి తడులు అందించకపోతే రైతులు సర్వస్వం కోల్పోయే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. హంద్రీనీవా నుంచి వెయ్యి క్యూసెక్కుల కృష్ణా జలాలు పుంగనూరుకు కళ్లెదుటే తరలిపోతున్నాయని, వాటిలో కనీసం 100 క్యూసెక్కుల నీటిని జీ బీ సి కి అందించి పంట పొలాలను కాపాడాలని అధికార యంత్రాంగాన్ని కోరుతున్నట్లు తెలిపారు. పాత లింకు కాలువ ద్వారా వంద క్యూసెక్కుల నీరు వదిలేందుకు అవకాశం ఉన్నా, అధికారపక్షం మరో పిల్ల కాలువ ద్వారా నీరు వదలాలని ప్రయత్నించడం అనైతిక చర్యగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ విమర్శించారు. నింబగల్, వ్యాసాపురం తదితర గ్రామాల రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా జీ బీ సి ఆయకట్టుకు కృష్ణా జలాలను మళ్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. ట్రాఫిక్ స్తంభించి పోవడంతో ఆందోళన విరమించాలని అక్కడికి చేరుకున్న గుంతకల్ డిఎస్పి నరసింగప్ప కోరగా, రైతులు నీటి తడులు అందించి, పంటలను కాపాడాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చివరికి ఎమ్మెల్యే కేశవ్ ను అరెస్టు చేసే క్రమంలో అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. రైతుల ఆందోళనల నడుమ పోలీసులు కేశవ్ ను అరెస్టు చేసి తమ వాహనం ఎక్కించి కనేకల్లు వైపుగా తీసుకెళ్లారు. అనంతరం నింబగల్ మీదుగా కేశవ్ ను తన స్వగ్రామం పెద్ద కౌకుంట్ల లో ఉన్న నివాసానికి చేర్చారు.

# అనుమతులు లేకుండా ఎరువులు, పురుగుమందులు అమ్మితే చర్యలు





ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణముతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఎరువుల దుకాణదారులు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎరువులు, పురుగుమందుల విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ సిఐ వెంకటరమణ, మండల వ్యవసాయ అధికారి శుభకర్ దుకాణదారులను హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రం ఉరవకొండలో అయ్యన్ ఫెర్టిలైజర్ దుకాణాన్ని విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా రూ.1,05,432 విలువైన ఎరువులను అమ్మకుండా నిలువరించినట్లు చెప్పారు. అదేవిధంగా రూ.89,802ల విలువైన 6.3 మెట్రిక్ టన్నుల ఎరువులను జప్తు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శుభకర్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఎరువులు, పురుగుమందుల ను అమ్మ కూడదని, ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి విక్రయాలు జరిపితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఫర్టిలైజర్ షాప్ యజమానులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఏవో వాసు ప్రకాష్, కానిస్టేబుల్ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులు

తాడిపత్రి మేజర్ న్యూస్: విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులు తాడపత్రి పట్టణంలోని సాయి సిద్ధార్థ బీఈడీ కాలేజ్ నందు శుక్రవారం నిర్వహించారు. తాడిపత్రి డివిజన్ లోని వెనుకబడిన తరగతుల గృహాల నందు చదువుతున విద్యార్థిని విద్యార్థులకు ఈ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న196మంది విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు, పాడ్స్ ను డి.బి. సి.డబ్ల్యూ.ఓ ఈ.ఓ కుష్బూ కొఠారి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పరీక్షల యందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబిసిడబ్ల్యు ఓ.రంగమ్మ, గుత్తి డివై ఈవో, ఎంఈఓ , హెచ్ డబ్ల్యు ఓ, ఇర్ఫాన్, నరేష్, శ్రీనివాస్, సాంబశివారెడ్డి, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత రైతులకు అవగాహన కార్యక్రమం

## మల్బరీ సాగుతోనే అధిక దిగుబడులు

## - డివిజనల్ అధికారిని ఉషావర్ధిని



శెట్టూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మంగళవారం యాట కల్లు ఆర్బికే కార్యాల యం నందు గ్రామీణ ప్రాంత రైతులకు మల్బరీ పంట సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని ఎడిఎస్ ఉషావర్ధిని తెలిపారు మండలంలోని గ్రామీణ ప్రాంత రైతులకు మల్బరీ పంట పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని చాలామంది రైతులు వేరుసెనగ టమోటా దోష మిరప వరి తదితర పంటలను సాగు చేసి తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు మల్బరీ తోటలు సాగు చేసుకునే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకరంగా సబ్సిడీలను మంజూరు చేయడం జరిగింద న్నారు ఎకరా మల్బరీ సాగుకు బిసి ఓసి రైతులకు రూ.187 50లు అదేవిధంగా ఎస్సీ ఎస్టీ రైతులకు రూ.22,750ల రేరింగ్ షెడ్డు నిర్మాణానికి బీసీ ఓసీలకు రూపాయలు 3 లక్షలు ఎస్సీ ఎస్టీ రైతులకు రూ.3లక్షల అరవై వేలు 5 ఎకరాల భూమి ఉన్న రైతులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.3లక్షలు రేరింగ్ షెడ్ పరికరాలకు రూ.37,500లు సబ్సిడీని ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ నవీన్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ గంగులప్పా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 21న మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఈ నెల 21న గురువారం జనవిజ్ఞానవేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ను నిర్వహిస్తున్నట్లు జెవివి నగర అధ్యక్షుడు రామిరెడ్డి, సహాయ కార్యదర్శి రామకృష్ణ లు మంగళవారం తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఈ టాలెంట్ టెస్టును నగరంలోని కొవ్వూరు నగర్ లోని గల విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూలు లో నిర్వహిచడం జరుగుతుందని వారన్నారు. ఉదయం 10గంలకు ప్రారంభం అవుతున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్కేయూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొ.ఎం.వి.లక్ష్మయ్య,గౌరవ అతిథిగా మాజీ ఎమ్మెల్సీ డాగేయానంద్, సమత కన్వీనర్ డా.ప్రసూన తదితరులు పాల్గొంటున్నారని వారు తెలిపారు.

# విద్యార్థిని మృతికి మానసిక ఒత్తిడే కారణం

## రూరల్ డి.ఎస్.పి శివారెడ్డి

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్:**

జిల్లాలోని సింగనమల నియోజకవర్గం పరిధిలో ఉన్న బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం గ్రామ సమీపంలో ఉన్న ఎస్ ఆర్ ఐ టి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం రాత్రి విద్యార్థిని తీవ్ర మానసిక ఒత్తిడితోనే మృతి చెందిందని అనంతపురం రూరల్ డి.ఎస్.పి వెంకట శివారెడ్డి తెలిపారు. స్థానిక పట్టణ డిఎస్పి కార్యాల యంలో మంగళవారం ఉదయం అనంతపురం డి.ఎస్.పి ప్రసాద్ రెడ్డి, రూరల్ సీఐ రామకృష్ణారెడ్డి తో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ పెద్దపప్పూరు మండలంలోని ఏ కొండాపురం గ్రామానికి చెందిన కే కవిత (21) అనే విద్యార్థిని ఎస్సార్ ఐటి కళాశాలలో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతోందని తెలిపారు. ఆమె తీబ్రా మానసిక ఒత్తిడితో బాధపడుతూ ఉండేదని ఆయన తెలియజేశారు. దీనికి సంబంధించి గత నెలలో తన తండ్రి తో కలిసి నగరంలోని ప్రశాంతి మైండ్ కేర్ ఆసుపత్రిలో చికిత్స చేసుకున్నట్లు నివేదికలు ఉన్నాయన్నారు. ఆమె తాను తీవ్ర ఒత్తిడిని భరించలేనని తన స్నేహితులతో చెబుతూ ఉండేదని విచారణలో తేలిందన్నారు. సోమవారం సాయంత్రం తన తోటి విద్యార్థులు హాస్టల్ లో ఉన్న క్యాంటీన్ కు స్నాక్స్ కోసం వెళ్లగా ఆమె తన 22వ నంబర్ గల హాస్టల్ గదిలో లోపలి నుంచి గడియ వేసుకొని ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడిందన్నారు. తలుపులు తెరవమని తన స్నేహితులు తలుపు తట్టిన ఎలాంటి సమాధానం రాకపోవడంతో వారు కళాశాల యాజమాన్యం వారికి తెలియజే యడంతో హాస్టల్ గదిలోని కిటికీ గ్లాస్ పగులగొట్టి చూడడంతో అప్పటికే ఆమె ఉరివేసుకొని వేలాడుతూ కనపడిందన్నారు. దీంతో వారు విద్యార్థినిని సవేరా ఆసుపత్రికి తరలించారన్నారు. ఆమెను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారని తెలిపారు. మృతి చెందిన విషయాన్ని వారి తల్లిదండ్రులకు తెలియజేశారని ఆయన తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించామన్నారు. తన మృతికి ఎవరూ బాధ్యులు కారని తాను ఒత్తిడిని భరించలేకపోతున్నానంటూ సూసైడ్ నోట్ రాసి ఆమె మృతి చెందినట్లు ఆయన తెలిపారు. పోస్టుమార్టం లో వచ్చిన రిపోర్టు ఆధారంగా మరింత లోతుగా దర్యాప్తు చేస్తామన్నారు.



# సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి

# వైద్యసేవలు భేష్!!

- 100 యాంజియోప్లాస్టీ, 300 యాంజియోగ్రాం పూర్తి
- ఎమ్మెల్యే అనంత, కియా సీఈఓకు వైద్యుల సన్మానం
- కార్డియాలజీ, న్యూరో వైద్యసిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే అనంత
- అన్ని విభాగాల్లోనూ అత్యున్నత సేవలు అందించాలని సూచన
- సీఎం జగన్ ప్రత్యేక చొరవతోనే అందుబాటులోకి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి
- మానసిక ఒత్తిడి ఉన్నా వైద్యుల సేవలు అమూల్యమని అనంత కితాబు
- రాయలసీమలోనే 'అనంత'కు ప్రత్యేక స్థానం తీసుకురావాలని సూచన

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :**

అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో దిగ్విజయంగా 100 యాంజియోప్లాస్టీ, 300 యాంజియోగ్రాం శస్త్రచికిత్సలు పూర్తయ్యాయి. ఈ మైలురాయిని చేరుకోవడంతో మంగళవారం అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, కియా సీఈఓ డాంగ్‌లిని సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో వైద్యులు సన్మానించారు. ముందుగా కేక్ కట్ చేశారు. ఆ తర్వాత సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలకు సంబంధించి వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన అనంతపురం జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకువచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ప్రస్తుతం ఏడు విభాగాల్లో స్పెషలిస్ట్ వైద్యులతో సేవలు అందిస్తున్నామన్నారు. ప్రధానంగా కార్డియాలజీ, న్యూరోసర్జరీ విభాగాలు అందుబాటులోకి రావడం వల్ల నిరుపేదలకు ఉపయుక్తంగా మారిందని తెలిపారు. ఆయా విభాగాల హెచ్‌ఓడీలు డాక్టర్ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ భాస్కర్‌లను ప్రత్యేకంగా అభినందించారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో మెడికల్ కళాశాలకు అనుబంధంగా



సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి మంజూరైందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కోవిడ్ వంటి విపత్కరా పరిస్థితుల్లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించి ఎంతో మందికి వైద్య సేవలు అందించామని చెప్పారు. కార్డియాలజీ, న్యూరో విభాగాల్లో ఓ మైలురాయిని సాధించడం సంతోషంగా ఉందని.. వైద్య సిబ్బందిపై మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. ప్రభుత్వ పరంగానే కాకుండా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కార్యక్రమాల్లో భాగంగా కియా, ఆర్డీటీ వంటి సంస్థలు ముందుకు వచ్చి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి వైద్య పరికరాలు అందించాయని అభినందించారు. వైద్యులు దేవుడితో సమానమని, అందుకే వైద్యనారాయణో హరి అంటారని కొనియాడారు. వైద్య వృత్తిలో ఎంతో మానసిక ఒత్తిడి ఉంటుందని, కోవిడ్ సమయంలో తాను ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్య సేవలు అందించారని కితాబిచ్చారు. భవిష్యత్తులో రాయలసీమలోనే అనంతపురం సూపర్ స్పెషాలిటీ మంచి పేరు సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు అయినా ఏ రాష్ట్రంలోనూ విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు. మొట్టమొదటి సారిగా ఏపీలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు విద్య, వైద్యాన్ని చేరువ చేశారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితిని తాజాగా రూ.25 లక్షలకు పెంచామన్నారు. అనంతపురం సర్వజన్పాత్రిని నాడు%--%నేడు కింద రూ.300 కోట్లతో విస్తరిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు మరింత పెంచాలని, ప్రజలు కూడా ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు, సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్యం, ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ హేమలత, అసిస్టెంట్ ఆర్ఎంఓ డాక్టర్ శివకుమార్, డాక్టర్ భీమసేనాచార్, వివిధ విభాగాల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల్లో 'కోటి' సూర్య కాంతులు

మొదటి పేజీ తరువాయి

### వైయస్ కుటుంబంతో విడదీయరాని బంధం..

వైయస్ కుటుంబంతో కోటి కుటుంబానికి ఉన్న అనుబంధం ఈనాటిది కాదు మూడు తరాలుగా ఆ కుటుంబం వెన్నంటే నడుస్తోంది. వైయస్ రాజారెడ్డి పిలుపుతో విద్యార్థి నాయకునిగా ఎస్కేయూలో చురుకైన పాత్ర పోషించారు. 1993లో కోటి రాముడు కాంగ్రెస్ పార్టీలో చేరి వారికి అనుంగు అనుచరుడిగా వ్యవహరిస్తూ ఉండేవారు. రాజారెడ్డి తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో కోటి రాముడు తనయుడైన కోటిసూర్య ప్రకాష్ బాబు నడుస్తూ కాంగ్రెస్‌లో ఉన్నత పదవులను సైతం పొందారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర విభాగ నాయకుడుగా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో తమ పదవులకు న్యాయం చేసి వారి అభిమానాన్ని చురగొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న వీరి కుటుంబాన్ని మాత్రం ఆదరిస్తూ వచ్చారు. జగన్మోహన్ రెడ్డి కూడా కోటి కుటుంబం పట్ల తన తండ్రి తాత ఇచ్చిన మమకారాన్ని కొనసాగిస్తున్నారు.

### అవకాశం వస్తే ఎంపి రేస్‌లో..

2019ఎన్నికలలో ఎంపీ టికెట్ రేసులో ముందు వరుసలో ఉన్న కోటి సూర్య ప్రకాష్ బాబుకు జగన్మోహన్ రెడ్డి భరోసా ఇచ్చిన సంగతి కూడా జిల్లా వ్యాప్తంగా అందరికీ తెలిసిందే. అంతేకాకుండా జగన్ పాదయాత్రలో కూడా బీసీ వర్గానికి చెందిన కోటి సూర్య ప్రకాష్ ను వెంట తిప్పుకోవడమే కాకుండా వివిధ కార్యక్రమాల్లో కూడా తమ వెంట నడిచేలా చేశారు.అయితే కొన్ని అనివార్య పరిస్థితులు కారణాల దృష్ట్యా చివరి నిమిషంలో గోరంట్ల మాధవ్‌కు ఇవ్వాల్సి వచ్చింది. అప్పుడు కూడా జగన్మోహన్ రెడ్డి తనకు నమ్మకస్తుడుగా ఉన్న కోటి సూర్య ప్రకాష్ బాబును పిలిపించుకొని మీరు బాధ పడాల్సిన అవసరం లేదు, మా కుటుంబం ఎప్పుడు మీ కుటుంబం పట్ల ఆప్యాయతలు అలాగే ఉంటాయని భవిష్యత్తులో మిమ్ములను ఉన్నత స్థాయికి తీసుకెళ్తానని హామీ కూడా ఇచ్చినట్లు అప్పట్లో జిల్లా వ్యాప్తంగా ప్రచారంలో ఉంది. ఇప్పటికే పార్టీకి చేసిన సేవను గుర్తించి పిలిచి మరి రాష్ట్ర కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి అప్పజెప్పారు. వచ్చే 2024 ఎన్నికలలో ఎంపీ టికెట్ జగన్ ఆశీస్సులతో దక్కుతుందన్న ఆశలో కోటి సూర్య ప్రకాష్ బాబు వర్గీయులు నమ్మకంతో ఉన్నారు. ఇప్పటికే వైయస్ జగన్ నుంచి అంతర్గతంగా భరోసా కూడా ఇచ్చినట్లు వైసీపీ శ్రేణులు ద్వారా తెలుస్తోంది. వీరి కుటుంబానికి ప్రస్తుత ఎమ్మెల్యే కేతిరెడ్డి కుటుంబం నుంచి కూడా మంచి సంబంధాలే ఉన్నాయి. కేతిరెడ్డి సూర్య ప్రతాప్ రెడ్డి హయామ్ నుంచి వారికి వెన్నంటి ఉంటూ వారి విజయానికి కోటి కుటుంబం చేసిన కృషిని ఇప్పటికి జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు. కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కూడా ఆ కుటుంబం పట్ల ప్రత్యేక అభిమానంతో ముందుకు వెళు_న్నారు. అటు వైయస్ ఇటు కేతిరెడ్డి కుటుంబాల ఆశీస్సులు కూడా కోటి సూర్య ప్రకాష్ బాబుకు ఉండడం కలిసి వచ్చిన అంశంగా భావించవచ్చు.

**ప్రత్యక్ష రాజకీయాల్లో కోటి సూర్య ప్రకాష్‌బాబు**

తండ్రి కోటి రాముడు బత్తలపల్లి సర్పంచ్‌గా ఎనలేని సేవలు అందించారు. కోటి గురుమూర్తి ఎంపీపీగా మండల ప్రజలకు చేసిన సేవలు ఇప్పటికీ వారి మదిలో నిలిచిపోయాయి. సూర్య ప్రకాష్ బాబు సతీమణి రెండుసార్లు జడ్పిటిసిగా అధిక మెజార్టీతో ప్రజలు గెలిపించగా కోటి బాబు కూడా ఎంపీపీగా పనిచేసి ప్రస్తుతం కురుబ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ స్థాయికి ఎదిగారు. గత 50 ఏళ్లుగా రాజకీయంగా, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న కురుబ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కోటి సూర్య ప్రకాష్ బాబు రాజకీయంగా మరింత సేవ చేయాలని ఆశిస్తుంది ఆ కుటుంబం. స్థానిక ఎమ్మెల్యే తో సత్య సాయి జిల్లా వైసీపీ ఎమ్మెల్యేలు నాయకుల సహకారంతో ఎంపీ టికెట్ దక్కించుకొని రాజకీయంగా మరింత రాణిస్తూ ప్రజలకు చేరువ కావాలని ముందుకు వెళ్తున్నారు. ఆయన ఆశయం విజయవంతమై నిస్వార్థ సేవలు ప్రజలకు అందించాలని ఎందరో కోరుకుంటున్నారు.



### సేవలకు నిలువెత్తు నిదర్శనం కోటి కుటుంబం..

పేదలకు సేవ చేయడంలో బత్తలపల్లి కోటి రాముడు కుటుంబానిది ప్రత్యేక స్థానం. ఆపదలో ఉన్న వారిని హక్కున చేర్చుకుంటూ తామున్నామంటూ వారికి అండగా నిలుస్తూ సహకారం అందిస్తుంటారు. రైతుల పక్షాన నిలుస్తూ ఉచిత బోర్లు వేస్తూ ఆ రైతుల మధ్యలో కలకాలం నిలిచిపోతున్నారు. తండ్రి కోటి రాముడు హయాం నుంచి ప్రారంభమైన సేవా కార్యక్రమాలు ఆయన తనయుడైన కోటి సూర్య ప్రకాష్ బాబు ఇప్పటికీ తండ్రి ఆశయ సాధనలో పాలుపంచుకుంటూ సేవా కార్యక్రమాల్లో పునీతులవుతున్నారు. పేద వధూవరులకు ఆర్థిక సహాయ సహకారాలు అందించడం నిరంతరం కొనసాగిస్తున్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలతో పాటు అగ్రకులాలను సైతం కలుపుకుని నాయకత్వం చేపట్టిన వేలాదిమందితో కార్యక్రమాలు నిర్వహించి అందరికీ భోజనం వడ్డించగలిగిన ఆర్గనైజింగ్ క్యాపబిలిటీ కోటి సొంతం. ఎక్కడైనా సభలు సమావేశాలు నిర్వహిస్తే స్వచ్ఛందంగా తరలివచ్చే అభిమానులు మెండుగా ఉండడం విశేషం.

### కోటి పేదల పాలిట దేవుడే..

ఎవరైతే రోగులకు వైద్య సేవలు అందిస్తుంటారో అటువంటి వ్యక్తులను దేవునితో సమానంగా చూస్తుంటారు. ఆకోవలో కోటి సూర్య ప్రకాష్ బాబు కుటుంబం నిరంతరం పేదల పేదల కోసం వైద్య సేవలు నిర్వహిస్తూ పేదలకు అండగా పేద ప్రజల హృదయాల్లో దేవుళ్ళుగా కొనియాడబడుతున్నారు. కరోనా సమయంలో రోగులను ఆదుకోవడంలో భాగంగా కోటి కుటుంబం ఆర్థిక సాయం అందజేస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. ఉచిత వైద్య శిబిరాలతో పాటు రక్తదాన కార్యక్రమాలు నిర్వహించి ఎందరికో ప్రాణదాతలుగా నిలుస్తున్నారు.

### కోటి గురుమూర్తి జ్ఞాపకార్థం

ఉచిత తాగునీరు అందించే కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తుండగా కోట్లాది రూపాయల విలువైన ఆస్తిని పోలీస్ స్టేషన్ కి ఇవ్వడంతోపాటు శివాలయాన్ని నిర్మించి శాశ్వత ఆలయ ధర్మకర్తగా కోటి సూర్య ప్రకాష్ బాబు నిలిచిపోయారు. ఆత్మ హత్యలు చేసుకున్న చేనేత కుటుంబాలు, రైతులకు తమ వంతు సహకారం అందిస్తూ ఆ కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నారు.

# పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన : ఎమ్మెల్యే



ముదిగుబ్బ మేజర్ న్యూస్ : మండల పరిధి లోని మల్లేపల్లి గ్రామ సచి వాలయ పరిధిలో సుమారు రూ.3కోట్ల 26 లక్షల 44 వేల రూ పాయల వ్యయంతో నిర్మించిన పలు అభివృద్ధి పనులను మంగళవారం ధర్మ వరం శాసనస భ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ప్రారంభిం చారు. స్థానిక రైతాంగ అవసరాల నిమిత్తం సుమారు 23.94 లక్షల వ్యయం తో నిర్మిం చిన రైతు భరోసా కేంద్రాన్ని, 21 లక్షల వ్యయంతో నిర్మించిన వైయస్సార్ ఆరోగ్య కేంద్రాన్ని, 24.2 0 లక్షయాలో ఏంతో జలజీవన్ మిషన్ పథకం క్రింద ఏర్పాటు చేసిన పైప్లైన్ల అభివృద్ధిని, వివిధ పథకాల కింద నిర్మించిన సిసి రోడ్లను, వ్యవ సాయ ఉత్పత్తుల భవనాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, అధికా రులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : బీసీ సంక్షేమ వసతి గృహాల్లో పదవ తరగతి చదువుతు న్న తాడిపత్రి డివిజన్‌లోని విద్యార్థు లకు ప్రేరణ తరగతులను ఏబీసీడ బ్ల్యూవో రంగమ్మ అధ్వర్యంలో పట్టణంలోని సాయిసిద్ధార్థ డిగ్రీ కాలేజిలో మంగళ వారం నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ శాఖ డి.డి కుష్బు కొఠారి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పదవ తరగతి ప్రధాన పరీక్షలకు సమయం దగ్గర పడుతోం దని, విద్యార్థులు సమయం వృధా చేయకుండా చదువుకో వాలని సూచించారు. ట్యూటర్లు అందుబాటులో ఉంటారని, సబెక్టుల్లో ఏవైనా అర్థంకాని ప్రశ్నలు, అంశాలు ఉంటే ట్యూటర్లును అడిగి తెలుసుకోవాలని సూచిం చారు. ఈ ఏడాది పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణతం సాధించాలని సూచించారు. సబెక్టు ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సాంబశివారెడ్డి,యు. రఘురాం హాజరై విద్యార్థులకు పరీక్షల్లో ఎలా రాస్తే మంచి మార్కులు సాధించవచ్చునని, పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలనే అంశాలపై క్షుణ్ణంగా వివరించారు.అనంతరం 196 మంది పదవ తరగతి విద్యార్థుల కు పరీక్షల ప్యాడ్లు, పెన్నులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి డివిజన్‌లోని వార్డెన్లు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ




నల్లచెరువు, మేజర్ న్యూస్: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల ని నల్లచెరువు తహశీల్దార్ రవి కుమార్ తెలిపారు. మంగళ వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఓటు హక్కు వినియోగం పై ప్లకార్డులను ప్రదర్శిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్కూల్ నుండి పోలీస్ స్టేషన్ మీదుగా బస్టాం డ్ వరకు ర్యాలీ నిర్వహించి రోడ్డు కూడలిలో మానవ హారం చేపట్టారు. పలువురు అధికారులు మాట్లాడుతూ భారత దేశంలో ఓటుహక్కు ద్వారానే దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించే వారిని ఎన్నుకొనే అవకాశం ఉందని తెలిపారు.ప్రతి ఒక్కరూ విధిగా ఓటు వెయాలని సూచిం చారు. 18 సంవత్స రాలు నిండిన ప్రతిఒ క్కరూ ఓటు నమోదు చేసుకునేందుకు అర్హు లని తెలిపారు. ఎం.ఈ.వో తిరుపాల్ నాయక్, ఉపాధ్యా యులు శ్రీనాథ్ రెడ్డి, సుభాహన్, సిబ్బంది పతి, రవి పాల్గొన్నారు.

# ఎం.రాయపురం మీదుగా బస్సులు నడపండి

రోళ్ళ, మేజర్ న్యూస్ : రొళ్ల మండలములోని ఎం రాయాపురం మీదుగా వరకు ఆర్ టీ సీ బస్సులు నడపాలని డిపో డీఎం కు స్థానిక జడ్పీటీసీ అనంతరాజు తో పాటు వార్డు మెంబర్ వజీర్, గ్రామ పంచాయితీ ప్రజలు విన్నవించుకున్నారు. రోళ్ళ మండలము కేంద్రమునకు పోవుటకు 20 కిలోమీటర్ దూరము కలదు . విద్యార్థులు మడకశిర పోవుటకు 50 కిలోమీటర్ దూరము కలదు.గ్రామ పంచాయితీ ప్రజలకు విద్యార్థులకు బస్సులు లేక చాల ఇబ్బంది పడుతున్నట్లు వివరించారు.మడకశిర రోళ్ళ మీదుగా కరిదాసనపల్లి క్రాస్ నుండి రాయాపురం వరకు మరియు మడకశిర నుండి గుడిబండ మీదుగా ముత్తుకూరు ఎచ్ టీ హోళ్లి హునిసేకుంట మార్గంలో ఎం రాయాపురం మధుడి . అలుడీ శిరా వరకు పాత బస్సు రూట్ లను పునరుద్దరణ చేయాలనీ కోరారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి దీవించండి

## ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: పూటకో నాయకుడు వారి స్వప్రయోజనాల కోసం వచ్చి రాజకీ యాలు చేసే నాయ కుల మాటలు విశ్వ సించక, ఎల్లవేళలా ప్రజలకు అందుబా టులో ఉంటూ ధర్మవ రం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, సంక్షేమం కోసం తాను చేసిన సేవలను గుర్తిం చి మరోసారి తనకు అండగా నిలవాలని ప్రజలను ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి కోరారు. మంగళవారం మండల పరిధిలోని మల్లేపల్లి, తప్పెటవారిపల్లి పంచాయతీ పరిధి లోని అన్ని గ్రామాలు, కొండగట్టుపల్లి లో రానున్న ఎన్నికల నేపథ్యంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహిం చారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో నవర త్నాల పథకాల ద్వారా అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధి సంక్షేమం కోసం కోట్లాది రూపా యలు వ్యయం చేయ డం జరుగుతోందని, తద్వారా నిరుపేదల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. గ్రామీణ రైతాంగ అభివృద్ధి కోసం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా రైతాం గం, గ్రామీణ ఆర్థిక రంగ వ్యవస్థ పురోభి వృద్ధి సాధించిం దన్నారు. ప్రజా సంక్షే మం పారదర్శక పాలన లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగుతోందన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ధర్మవ రం నియోజకవర్గ అభివృద్ధి కోసం తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ప్రణాళికలు అమలు చేశామన్నా రు. గత నాలుగు సంవ త్సరాల లో నియోజ కవర్గ వ్యాప్తంగా 324 కోట్ల వ్యయంతో సంక్షే మ పథకాలు, 567 కోట్ల రూపాయల వ్య యంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. తాగునీరు, మౌలిక వసతులు లేక మల్లే పల్లి, తప్పెట వారి పల్లి, కొండగట్టుపల్లి పంచాయతీ పరిధి లోని ప్రజలు పడు తున్న తీవ్ర ఇబ్బం దులను గుర్తించి తాగునీరు, రహదారి సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అమలవు తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొన సాగాలన్న వైకాపాకు ప్రజలందరూ మద్దతు తెలపాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన పనుల పురోగతికి మరింత అభివృద్ధి కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ ధర్మవరం నియోజకవర్గ ము, తన దిగా గొప్పగా చెప్పుకునే విధంగా రాష్ట్రంలో ప్రధస్థా నంలో ఉంచడానికి మరోసారి సాధన సభ్యునిగా తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్య క్రమంలో జడ్పిటిసి తిరుమల సేవే నాయక్, మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, కృష్ణమ్మ వెంకటేశ్వర రెడ్డి, గ్రామ సచివాలయాల కార్య దర్శులు భాస్కర్, రంజిత్ రెడ్డి, మండల కన్వీనర్ సివి నారా యణరెడ్డి, సీనియర్ నాయకులు ఇందు కూరు నారాయణరెడ్డి, పరంధామ రెడ్డి, దొరిగ ల్లు చంద్ర, అంజి, శివ, ముదిగుబ్బ సర్పంచ్ లక్ష్మీదేవి చెంద్రా యుడు, కో ఆప్షన్ సభ్యులు చిన్న బాల ముని, కసిరెడ్డి కృష్ణా రెడ్డి, పలు పంచాయ తీలు సర్పంచులు ఎంపీటీసీలు నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి విడుదలకు ప్రధాన అడ్డంకి పయ్యావుల కేశవే..

## – మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మండిపాటు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జీబీసి కింద రైతులు సాగు చేసిన పంటలకు నీరు విడుదల చేసేందుకు ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ఒత్తిడి తెచ్చి ఒప్పించామని, అయితే ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కాలువపై తన కార్యకర్తలను పంపి నీటి విడుదలకు అడ్డంకిగా మారాడని మాజీ ఎమ్మెల్యే, ఉరవకొండ వైసీపీ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. గంట పాటు తన కార్యకర్తలను కాలువ పై నుంచి బయటకు పంపిస్తే జీబీసి కాలువకు నీరు విడుదల చేసి రైతులు సాగు చేసిన పంటలకు నీరు అందిస్తామని ఆయన అన్నారు. మంగళవారం నగరంలోని వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలల్లో రాష్ట్రంలో సంవృద్ధిగా వర్షాలు కురువడంతో తుంగభద్ర, హంద్రీనీవాల నుంచి కోటా మించి జిల్లాకు నీరు వచ్చిందన్నారు. అయితే ఈ ఏడాది వర్షాలు గణనీయంగా తగ్గిపోయాయని, అటు తుంగభద్ర, హంద్రీనీ వాల్లో నీటి లభ్యత ఆధారంగా జిల్లాకు నీటి కేటాయింపులు జరిగా యన్నారు. ఈ ఏడాది తాగునీటికే ప్రాధాన్యత ఇస్తామని, సాగునీరు అందించడం కష్టమని ప్రభుత్వం ముందుగానే హెచ్ఎల్సీ, జీబీసీ ఆయకట్టు రైతులకు తెలియజేసిందన్నారు. అయినప్పటికి రైతులు జీబీసి కింద వేల ఎకరాల్లో వరి,మిర్చి పంటలను సాగు చేశారన్నారు. నవంబర్‌కు నీరు బంద్ కావడంతో వేల ఎకరాల్లో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయి కోట్ల రూపాయిలు పెట్టుబడులు నష్టపోతారని తాము ముఖ్యమంత్రి, సలహాదా రుడు, ఇరిగేషన్ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. ఒత్తిడి ఫలితంగా ప్రస్తుతం జీబీసి కింద సాగు చేసిన పంటలకు నీరు విడుదల చేసేందుకు అంతా సిద్ధమైతే ఎమ్మెల్యే కేశవ్ ఓ వైపు నీరు విడుదల చేయవద్దనని.. మరో వైపు నీరు విడుదల చేయాలని తన అనుకూల గ్రామాల రైతులు, కార్యకర్తలను రెచ్చగొట్టి గ్రామాల మధ్య ఘర్షణలకు తావిస్తున్నారని ధ్వజమెత్తారు. పైగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి చిత్తూరు జిల్లాకు హంద్రీనీవా నీటి తీసుకెళ్లుతున్నారని, ఇక్కడ రైతులకు అన్యాయం చేస్తున్నారని కేశవ్ మాట్లాడుతున్నారని, ఒకసారి ఇరిగేషన్ అధికారులతో వివరాలు కనుక్కొని మాట్లాడాలన్నారు. అనంతపురము జిల్లాలో ఈ ఏడాది నీటి కేటాయింపులో అధికంగా వాడుకున్న విషయాన్ని కేశవ్ గుర్తిం చుకో వాలని హితవు పలికారు. ఎన్నికలప్పుడు రాజకీయాలు చేయాలని... ప్రస్తుతం రైతులు నీరు విడుదల చేయకపోతే నష్టపోతారని, పయ్యావుల కేశవ్ నీటి విడదలకు సహకరించాలని విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు.

## కళ్ళకు గంతలు కట్టుకున్న

# రెవెన్యూ సిబ్బంది.!

## – నిబంధనలకు విరుద్ధంగా విఆర్ఓతీరు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు లబ్ధి చేయాలని ఉద్దేశంతో భూ పంపిణీ చేయాలని ఉద్దేశంతో మొదలుపెడితే నిబంధనలకు విరుద్ధంగా గుంతకల్లు నియోజకవర్గం పామిడి తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది కొంతమంది కళ్లకు గంత లు కట్టుకొని వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఒక విఆర్ఓ ఒక ఏకంగా ముడుపులు తీసుకుని సాగులో ఉన్నవారికి రికార్డు రాయకుండా డబ్బులు తీసుకుని కొండ గుట్టలకు పట్టాలి పిచ్చి ఆన్లైన్లో ఎక్కించేటట్లు గతంలో చిన్నన్న తహశీల్దారులుగా పనిచేసేటప్పుడు లక్షల తీసుకున్నారు. అప్పుడే కాదు శివా ఇప్పుడు కూడా పామిడి మండలం కత్రిమల గ్రామంలో 188, 162, 167 ఈ నెంబర్లో గల భూమి గత మూడు సంవత్సరాల నుండి చీని తోట సాగులో ఉన్న విఆర్ఓకి బోయ కులస్తులకు ఎమ్మెల్యే ముందర వీఆర్వో మా కుటుంబం పై వివక్ష చూపుతూ మాకు అన్యాయం చేశారని గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎదుటే ఫిర్యాదు చేసి ఉంటే ఆ విఆర్ఓ ఎమ్మెల్యే మాటలు కూడా లెక్క చేయకుండా ఎవరు చెప్పినా నేనింతే నా మాటే వేదం నా రూటే సపరేటు అన్నట్టు మామూలు తీసుకొని జంసాలకు అలవాటపడి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న పై అధికారులు మాత్రం ఆ విఆర్ఓపై ఎందుకంత ప్రేమ చూపుతున్నారు. దిక్కుతోచని పరిస్థితుల్లో ఆ గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు. నిబంధనలు అన్నీ ఉన్నా భూమి ఆన్లైన్లో ఎక్కించరు జేబులోకి డబ్బులు ఇస్తే కొండగుట్టలైన ఏ పనైనా చకచకా చేసేస్తాడా వీఆర్వో పైన కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన ఆ విఆర్వో మాత్రం ఎక్కడా గానీ రైతులకు ఉపయోగపడే పని చేయకుండా ఇస్తానుసారంగా వివరించడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోతే ఆ గ్రామంలో ఎంతమంది నష్టపోతారు దిక్కుతోచని, పరిస్థితుల్లో ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తహశీల్దారు సునీతా వివరణ : ఎక్కడైనా రైతులకు అన్యాయం జరిగిందని నా దృష్టికి వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దారు సునీత తెలియజేశారు.

# ఓటు జాబితా నివేదికలో పొరపాట్లు ఉండరాదు

**- స్టేట్ ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ మురళీధర్ రెడ్డి ఐఏఎస్ అధికారి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఓటు జాబితా నివేదికలో ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వరాదని స్టేట్ ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ మురళీధర్ రెడ్డి-ఐఏఎస్ అధికారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం దుర్గా నగర్-2 లో వారు పర్యటించారు. ఇంటింటా తిరుగుతూ మీకు ఓటు హక్కు ఉందా, ఓటు ఏమైనా తొలగించారా, తొలగించేటప్పుడు మీ అనుమతి తీసుకున్నారా ఏమైనా సమస్యలు ఉన్నాయా అన్న విషయాలను వార్డు కుటుంబంలో గల వారిని అడిగి తెలుసుకున్నారు. ఆ వార్డు యొక్క ఓటరు జాబితాను కూడా వారు పరిశీలించారు. ఇంటికి తాళాలు వేసిన వాటిని కూడా పరిశీలిస్తూ, తాళం వేసిన వారి వివరాలను వారికి ఓటు హక్కు ఉందా అని పక్కింటి వారిని అడిగి తెలుసుకున్నారు. ఓటు హక్కు వినియోగములో గాని, ఫారం-6,7,8 లలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అక్కడి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఓటు హక్కు వినియోగంలో గాని, తొలగింపులు చేర్పులు, మార్పులు, బదిలీల విషయంలో అధికారులు కచ్చితంగా ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని వారు ఆదేశించారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లు రానీయకుండా అధికారులు జాగ్రత్తలను పాటిస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని వారు సూచించారు. తదుపరివారు అనంతపురం కు తిరిగి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ. రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, తహశీల్దార్ యుగేశ్వరి దేవి, ఎన్నికల సిబ్బంది రాజ్ కుమార్, దుర్గా నగర్ సచివాలయ బిఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ హాకీ పోటీలకు కేహెచ్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సౌత్ జోన్ హాకీ పోటీలకు ధర్మవరం పట్టణంలోని కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎం రాజేష్ ఎస్ మద్దిలేటి డి లోకేష్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కే. ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న వీరు నవంబర్ నెల 23, 24వ తేదీలలో ఎస్కే యూనివర్సిటీ నిర్వహించిన సెలక్షన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఎస్కే యూనివర్సిటీ జట్టుకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఎంపికైన ఈ విద్యార్థులు భారతి దాసస్ యూనివర్సిటీలో ఈ నెల 23వ తేదీ నుండి ప్రారంభమయ్యే సౌత్ జోన్ హాకీ పోటీలకు ఎస్కే యూనివర్సిటీ జట్టు తరపున ప్రాతినిథ్యం వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులైన రాజేష్ మద్దిలేటి లోకేశులను ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తో పాటు వైస్ ప్రిన్సిపాల్ త్రివేణి, ఫిజికల్ డైరెక్టర్ ఆనంద్, అధ్యాపకులు చిట్టెమ్మ, షమీముల్లా, కిరణ్ కుమార్, గోపాల్ నాయక్, పావని, భువనేశ్వరి, పుష్పావతి, కె. స్వామి తదితర అధ్యాపక, అధ్యాపకే తర సిబ్బంది, తోటి విద్యార్థులు కలిసి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# జగన్ రెడ్డి అంగన్వాడీల ఆవేదన కనిపించడం లేదా?

**-అంగన్వాడీలతో పెట్టుకున్నావ్.. నీ ప్రభుత్వం కూలక తప్పదు**
**-అంగన్వాడీల సమ్మెలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు**



**చెన్నేకొత్తపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో మంగళవారం అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు మద్దతుగా మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అంగన్వాడీ మహిళల శాపం తగలక తప్పదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. గత ఎనిమిది రోజులుగా సమ్మె బాటలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు ఆమె మద్దతు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి, రామగిరి మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చెన్నేకొత్తపల్లి మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేస్తుండగా కలిసి తన మద్దతు తెలిపారు. మీ పోరాటంలో చివరి వరకు తెలుగుదేశం పార్టీ కలిసి ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు అంగన్వాడీలకు కేవలం 4200 మాత్రమే వేతనం ఉండేదని.. కానీ చంద్రబాబు ఏకంగా 10500కు ఆ వేతనాన్ని పెంచారని గుర్తు చేశారు. అలాగే ఆయాలకు 3000 ఉండగా 6000 రూపాయలకు పెంచారన్నారు. కానీ సీఎం జగన్ నాలుగున్నరేళ్లలో కేవలం 1000 రూపాయలు మాత్రమే వేతనం పెంచారని అన్నారు. 8 రోజులైనా వారితో చర్చలకు జరపకుండా సచివాలయ సిబ్బంది ఇతర ఉద్యోగులతో అంగన్వాడీ కేంద్రాలు తెరిపిస్తున్నారని మండిపడ్డారు. అంగన్వాడీల సమస్యలను రేపు జరగనున్న యువగళం ముగింపు సభలో చంద్రబాబు, లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని పరిటాల సునీత హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరిటాల సునీత పాటు ఏపీ సావిత్రమ్మ, లక్ష్మి తెదేపా మహిళా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, అంగన్వాడి ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి అభినందనీయం

**- మున్సిపల్ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అటు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడుపుతూ ఉంటే, ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అహర్నిశలు శ్రమించి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపడం హర్షనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని 24వ వార్డులో పార్థసారథి నగర్-1 సచివాలయం వద్ద "పల్లెకు పోదాం" అనే కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. తదుపరి వారు వైస్ చైర్మన్ ల తో పాటు వాడు కౌన్సిలర్లతోపాటు రూ.23.64 కోట్లకు సంబంధించిన సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్, మాజీ వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నియోజకవర్గంలో గుడ్ మార్నింగ్ పేరిటన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారాలు చూపుతూ అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందని వచ్చే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తం రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చంద మూరి నారాయణరెడ్డి, కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్, వాడు ఇన్చార్జిలు చాంద్ బాషా, కోటిరెడ్డి బాలిరెడ్డి, కత్తే పెద్దన్న, సుభాన్ భాష, పెద్దిరెడ్డి, జింక కంబగిరి, కుమారస్వామి, రాయపాటి రామకృష్ణ, చెలిమి పెద్దన్న, సచివాలయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇ- పంట నమోదు చేయించుకోండి

**- వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ**



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం లోని ఈ రబీ 2023 సీజన్ పంట వేసి ఇంతవరకు ఇ- క్రాప్ బుకింగ్ చేయించుకొని రైతులు వెంటనే ఆయా గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి ఇ-పంట నమోదు చేయించుకోవాల్సిందిగా రామగిరి మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇ- క్రాప్ బుకింగ్ చేసుకొని ఎడల వ్యవసాయ శాఖ నుంచి వచ్చే ఇన్సూరెన్స్, అకాల లేదా అధిక వర్షాలకు పంట నష్టమైనప్పుడు ఇచ్చే నష్టపరిహారం వంటి పథకాలు వర్తించవని ఆయన తెలిపారు. కనుక మండలంలోని రైతన్నలు అందరూ వెంటనే ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని ఆయన రైతులకు సూచించారు.

## యువ గళం ముగింపు సభకు తరలిన టీడీపీ శ్రేణులు



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం నుంచి నారా లోకేష్ తలపెట్టిన యువ గళం పాదయాత్ర ముగింపు భారీ బహిరంగ సభకు రామగిరి మండలం తెదేపా శ్రేణులు బయలుదేరారు. ఈ బహిరంగ సభకు నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి మంగాపురం ముత్యాలు, తెలుగు యువత కార్యదర్శి సుబ్బరాయుడు, నియోజకవర్గం ఎంసీపల్లి యూనిటీ ఇన్చార్జ్ రాధాకృష్ణ, ఎంసీ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగరాజు, బూత్ కన్వీనర్ గురు ప్రసాద్ ,వెంకటేష్, నరసింహులు, మహేష్ ,గిద్దన్న,. మురళి, రామంజి తదితరులు కలిసి యువ గళం ముగింపు సభకు బయలుదేరారు.

## మసీదులో మైనార్టీల ప్రత్యేక ప్రార్థనలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా గోరంట్ల మండల మైనార్టీ సోదరులు అయేషా మసీదులో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. పట్టణ తేదేపా మైనార్టీ నాయకులు ఉమర్ ఖాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి 7న కుప్పం నుండి పాదయాత్రను ప్రారంభించి విజయనగరం జిల్లా పోలిపల్లిలో విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. 226 రోజుల్లో 3132కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టి ప్రభుత్వంలో ఉన్న వైఫల్యాలను ఎత్తి చూపుతు సెల్ఫీ చాలింజిలతో ప్రజా సమస్యలను ప్రశ్నిస్తు ఈ పాదయాత్ర సాగిందన్నారు. రాబోయే రోజులలో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని ఈ పాదయాత్రే జగన్మోహన్‌రెడ్డి అరాచకాలకు ముగింపు పలకనుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అజమతుల్లా, ఉస్మాన్ ఖాన్, ఫయాజ్, అమానుల్లా, రఫిక్, షాషావలి, అల్లాబకాశ్, సద్దాం, షఫీ, జావీద్, అల్లాబకాశ్, ఫిరోజ్, ముజ్‌హిద్‌తో పాటు ఇతరులు పాల్గోన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు యుటిఎఫ్ మద్దతు

**-రూ.5వేలు ఆర్థిక సహాయం - జేఏసీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ఈనెల 20వ తేదీ నుంచి సమ్మెకు వారి సమస్యలపై సన్నద్ధం కావడం జరిగింది. ఇందులో భాగంగా ధర్మవరం మండలంలో మండలంలో 50 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులు కూడా సమ్మెలో పాల్గొననున్నారు. ఈ సమ్మెకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సెట్టిపిజయ చంద్రారెడ్డి పూర్తి మద్దతును తెలుపుతూ, యుటిఎఫ్ తరఫున 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని సమ్మె నిర్వహణకు అందజేశారు. అనంతరం సమగ్ర శిక్ష ఉద్యోగుల వారు యుటిఎఫ్ వారికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. విద్యాపరంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరంతరం శ్రమిస్తూ విజయవంతం చేయుటలో కీలకపాత్ర వహించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, రామకృష్ణనాయక్, పట్టణ అధ్యక్షులు జె. హరికృష్ణ, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలపై అవగాహన

కదిరి, మేజర్ న్యూస్ : మున్సిపల్ పరిధి లోని కుటాగుళ్ల హైస్కూల్ నందు మంగళ వారం రెడ్స్ సంస్థ వారు విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేయ డం జరిగింది. ముఖ్య అతిథులుగా కదిరి మండల విద్యాధి కారి చెన్న కృష్ణ, ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ రాజు పాల్గొన్నారు. ఈ సమావేశానికి రెడ్స్ కోఆర్డినేటర్ ఎల్లప్ప అధ్యక్షత వహించగా,



సత్యర్థి ఫౌండేషన్ వారి సహకారముతో రెడ్స్ సంస్థ జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రొగ్రామ్ లో భాగంగా 10 మండలాలలో బాల్యవివాహాలు నిషేధం, బాలలపై జరుగుచున్న హింస కు వ్యతిరేకం బాలల అక్రమ రవాణాను ఆపడం గురించి పని చేస్తూ ఉన్నది అని తెలిపారు. ఎంఈఓ చెన్న కృష్ణ మాట్లా డుతూ బాల్య వివాహాలు చేయడం నేరం అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తరుతే వివాహం చేయాలి అంత కంటే ముందే వివాహం చేస్తే శిక్షాహర్హులు అవుతారు. పెళ్ళికి హాజరు కావడం కూడా నేరమే మీకు బాల్య వివాహం జరుగుచు న్నట్లు తెలిస్తే 1098 కు ఫోన్ చేయాలి ప్రభుత్వ అధికారులువచ్చి వావాహాన్ని ఆపడం జరుగుతుం దన్నారు. కార్యక్రమం లో రెడ్స్ సిబ్బంది బాబ్ జాన్, శారద, మెహతాజ్ , ఉపాధ్యాయులు శ్రీదేవి, రవినాయక్ , వినియోగదారులఫోరమ్ కోఆర్డినేటర్ ధర్మా రెడ్డి, లక్ష్మీపతి, వేమనా రాయణ , విద్యార్థులు పాల్గొన్నారు.

## జనగళం యాత్రగా.. యువగళం పాదయాత్ర : గుండుమల

మడకశిర మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రగతి భవిష్యత్తును కాక్షించి టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కాస్త జనగళంగా మారిందని నియోజక వర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. జాతీ



య ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర బుధవారంతో ముగియ నున్నదని తెలపారు. ఈ నేపత్యంలోనే మంగళవారం బాలాజి నగర్ లో వుంటున్న పార్టీ కార్యాలయం నుండి లోకేష్ ముగింపు కార్యక్రమంలో పాల్గోనేందుకు విజయ నగరం జిల్లా పోలిపల్లి లో జరుగే భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున పార్టీ శ్రేణుల సమీకరణతో తరలి వెళ్ళారు.

## ఓటు హక్కుపై అవగాహన

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బస్టాండ్ ఆవరణం లో ఓటు హక్కు పై అవగా హన కార్యక్రమాన్ని తాసిల్దార్ నరేంద్ర కుమార్, డిప్యూటీ తాసిల్దార్ రవి నా యక్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగా హన కల్పించారు. స్థానిక జడ్పీ హైస్కూల్ విద్యార్థు లతో ర్యాలీ నిర్వ హించి బస్టాండ్ ఆవరణలో మానవ




హారంగా ఏర్పడి ఓటు హక్కు పై అవగాహన నిర్వహించారు. తహసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్క రూ ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉం డాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును నమోదు చేసుకో వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వీఆ ర్వోలు, బిఎల్వోలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## యువగళం కార్యక్రమానికి తరలిన టిడిపి నాయకులు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్ర ముగింపు సందర్భంగా విజయ నగరం జిల్లా పోలేపల్లి వద్ద యువగలం..నవ శకం పేరుతో చేపడు తున్న భారీ బహిరంగ సభకు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తరలి వెల్లారు. ధర్మవరం రైల్వే స్టేషన్ నుండి తెలుగు తమ్ముళ్లు హిందూ కార్యక్రమానికి తరలి వెళ్లడం జరిగింది. తరలి వెళ్లిన వారిలో టిడిపి నాయకులు జాకీర్ అహ్మద్, జరిపిటి అంజన్నప్ప, బడిశం రామాంజనేయులు, ఎనమల గంగాధర్, మనోహర్, సుధాకర్, ఇర్షాద్, పొగాకు షాన్ వాజ్, మస్తానమ్మ, అంజన్ రెడ్డి, సాంబశి వారెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు.



## సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే..

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన నంబులపూలకుంట – పెడబల్లి రోడ్డు నుండి చీమలచెరువుపల్లి వరకు రూ. 142 లక్షల తో నూతనంగా నిర్మిం చిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు ను ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహ కారంతో నంబుల పూలకుంట – పెడబల్లి రోడ్డు నుండి చీమల చెరువుపల్లి వరకు రూ. 142 లక్షలతో దశాబ్దాల కాలంగా నిర్మాణానికి నోచుకో నటువంటి సిమెంట్ కాంక్రీట్ రోడ్డును నిర్మించుకున్నామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 100 సంవత్సరాలు మన్నిక కలిగిన రోడ్లను నియోజకవర్గ వ్యాప్తంగా 135 గ్రామాలకు అప్రోచ్ రోడ్లను వేసుకోగలిగామన్నారు. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో ఉపాధి హామీ పథకం, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం, ఈ.ఏ.పిల నిధులతో దాదాపు కోటి రూపా యలకు పైగా ఖర్చు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా మని తెలిపారు. గత 30 సంవత్సరాలలో వేయనటువంటి రోడ్లను కదిరి నియోజకవర్గంలో వేసి చూపిం చామన్నారు. జగన న్న ప్రభుత్వంలో గడిచిన నాలుగున్నర సంవ త్సరాల కాలంలోనే ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి



కార్యక్ర మాలు చేపట్టి ప్రజల మన్ననలను పొందా మన్నారు. వీటన్నిటిని చూసి ఓర్వలేని చంద్రబాబు, వారి దుష్ట చతుష్టవం జగనన్న పై బురదజల్లే కార్యక్రమా లు చేస్తున్నారని, వీటిని ప్రజలు తిప్పి కొట్టి, రాబోయే 2024 ఎన్నికలలో జగనన్న లక్ష్యమైన 175 స్థానాలను గెలిపించు కుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ లు, సర్పం చులు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీ లు, మండల కన్వీనర్లు, జెసిఎస్ ఇన్చార్జులు, వివిధ శాఖల చైర్మన్‌లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, పోలింగ్ బూత్ మేనేజర్లు, సచివా లయ కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, సంబంధిత అధికా రులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన సీఐ

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను మంగళవారం నల్ల మాడ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ తనిఖీ చేశారు. స్టేషన్ లోని పలు రికార్డులు పరిశీ లించి సంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న పూర్వపు కేసులు ను సత్వరం పరిష్కరిం చాలని ఎస్ఐ బలరామయ్యకు సూచిం చారు. ఈ సందర్భంగా సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యక్రమాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కర్ణాటక మద్యం, గుట్కా, ఇసుక, అక్రమంగా తరలిస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు నమోదు చేయాల న్నారు. అలాగే త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మండలంలోని అన్ని పోలింగ్ బూతులు పరిశీలించి సమస్యాత్మక పోలింగ్ బూతు లను గుర్తించాల న్నారు. గ్రామాల్లో ఎవరైనా గొడవలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బలరామయ్య, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, సూర్య నారాయణ, సిబ్బంది రమేష్, భాస్కర్, రత్నాకర్ ఉన్నారు.

## వాలంటీర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

అగళి మేజర్ న్యూస్ : మండలంలో వివిధ కారణలతో ఖాళీగా ఏర్పడిన గ్రామాల్లో వాలంటీర్లు నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో రవిప్రసాద్ తెలిపారు. రావూడి పంచాయతీలో క్లస్టర్ 15 ఎస్సీ ఉమెన్ క్లస్టర్ 14 లో ఓసి జనరల్ క్లస్టర్ 18లో బీసీ ఉమెన్ ఇనగలూరు పంచాయతీ లో క్లస్టర్ 14 లో బిసి ఉమెన్ అగళి పంచాయతీ క్లస్టర్ 10 ఎస్ సి ఉమెన్ తదితర కేటగిరిలకు చెందినవారు ఈనెల 19 నుంచి 26 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. 27 దరఖాస్తుల పరిశీలన 28 29 తేదీల్లో ఇంటర్వ్యూలు 30 31 తేదీల్లో ఎన్నికైన వాలంటీర్లను నోటీసు బోర్డులో ప్రచురించడం జనవరి 1 నుంచి 5వ తేదీ లోపు వాలంటీర్లకు నియామక పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో బండల పరుపు ఏర్పాటు

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మేజర్ పంచాయతీ పరిధి లోని కుటాలపల్లి ప్రాథ మిక పాఠశాల ఆవర ణంలో విద్యార్థులు నేలపై కూర్చునేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. విషయం తెలుసుకుని గ్రామ సర్పంచ్ రమావతి భారతి సర్పంచ్ నిధులతో పాఠశాల ఆవరణంలో నల్ల బండ ల ఏర్పాటు కోసం పాఠశాలలో చదును చేయించి బండలు ఏర్పాటు కోసం కృషి చేయడం జరిగింది. దీంతో గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు సర్పంచుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## నేటి నుండి ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెబాట

### – జిల్లా అధ్యక్షులు వి ఓబిరెడ్డి

బుక్కపట్నం మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యాశాఖ సర్వ శిక్ష అభియాన్ నందు పనిచేస్తున్న వారందరికీ ప్రభుత్వం జీతాలు పెంచకుండా అతి తక్కువ వేతనాలు ఇస్తూ శ్రమ దోపిడి గురి చేస్తున్నారంటూ కావున దీర్ఘకాలికంగా ఉన్న డిమాండ్స్ ను పరిష్కరించాలని రాష్ట్ర సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ ఫెడరేషన్ జేఏసీ పిలుపుమేరకు శ్రీ సత్యసాయి జిల్లాలోని విద్యాశాఖ సర్వ శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయం పుట్టపర్తి నందు డిసెంబర్ 20వ తేదీ నుండి సమ్మెలో పాల్గొంటున్నారని జిల్లా అధ్యక్షుడు ఓబిరెడ్డి తెలియజేశారు జిల్లా అధ్యక్షుడు ఓబిరెడ్డి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం జీవో ప్రకారం 2014 జూన్ 2 తేదీకి ముందు చేరిన ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి హెచ్ఆర్ పాలసీను , సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి వేతనంతో కూడిన మెడికల్ లీవులు మంజూరు చేయాలి, చైల్డ్ కేర్ సెలవులు మంజూరు మరియు హెల్త్ కార్డు , ప్రమాదంలో మరణించిన ఉద్యోగ కుటుంబానికి ఎక్స్గ్రేషియా కింద 20 లక్షలు ఇవ్వాలి అలాగే వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం , రిటైర్మెంట్ గ్రాడ్యువిటీ 10 లక్షలు ఇవ్వాలి సమస్యలు పరిష్కారం కోసం నేటి నుండి సమ్మెలో పాల్గొంటున్నామని తెలియజేశారు

## ట్యాబ్‌ల పంపిణీ..

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలం లోని ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈనెల 21 న సీఎం జగన్ బర్త్ డే పురస్కరించుకొని ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవా రం నాలుగు



ఉన్నత పాఠశాలలకు మొదటి విడతగా 170 మంది విద్యార్థులకు గాను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ శ్రీధర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మిగిలిన పాఠశాలలకు రెండో విడతలో పంపిణీ ఉంటుందన్నారు.పాఠశాలల వారిగా రొళ్ల కు 86, రత్నగిరి 52, ఎచ్ టీ హళ్లి 21, బీజీ హళ్లికి 11పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో యువకుడు మృతి

అగళి మేజర్ న్యూస్ :మండల కేంద్రమైన అగళి దళిత కాలనీ కి చెందిన ఈర నాగప్ప పెద్ద కుమారుడు నాగేంద్ర(35) గుండెపోటుతో మంగళవారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. కుటుంబీకులు తెలిపిన కథనం మేరకు మృతుడు నాగేంద్ర తన సొంత ఇంటికి అవసరమైన నల్లబండలను తీసుకుని రావడానికి టాటా ఏసీ వాహనం తీసుకుని వెళ్ళగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు.స్నేహితులు అతని వద్దకు వెళ్లి చూడగా మృతుడు నాగేంద్రలో చలనం లేదు. దీంతో వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా నాగేంద్ర అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పడంతో స్నేహితులు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతుడు నాగేంద్రకు భార్య సవిత తో పాటు ఇద్దరు ఆరేళ్ల లోపు చిన్నారులు కలరు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ప్రతి ఒక్కరు విద్యుత్ పొదుపుగా వాడాలి : జిల్లా కలెక్టర్

**పుట్టపర్తి మేజర్ న్యూస్**: ప్రతి ఒక్కరూ విద్యుత్ ను పొదుపుగా వాడి ఇంధనం ఆదా చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. సదరన్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఏపీ లిమిటెడ్ వారి నేతృత్వంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా మంగవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పుట్టపర్తి లోని సత్యమ్మ సర్కిల్ దాకా ఏపీ ఎస్పీడీసీఎల్ నేతృత్వంలో యనమలపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో విద్యుత్ ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ విద్యుత్ ఆదా చేసి భావితరాలకు భరోసా ఇవ్వాలన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఈనెల 14వ తేదీ నుండి డిసెంబర్ 20 వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ వారం రోజులపాటు రైతులకు-ప్రజలకు విద్యుత్ ఆదాకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించి వారిని చైతన్య పరచడం జరుగుతుందన్నారు.

ప్రతి ఒక్కరూ ఇళ్లలో ఎల్ఈడి బల్బులు వాడి విద్యుత్ ఆదా చేయాలన్నారు. అనవసరంగా పగటిపూట లైట్లును వేయకూడదన్నారు. ఇళ్లలో సోలార్ హీటర్లు ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ ఖర్చు చాలా వరకు తగ్గుతుందన్నారు. ఎక్కువ వేడి నీటితో స్నానం చేయకుండా గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అవసరం లేనప్పుడు ఏసీలను, బల్బులను ఎప్పటికప్పుడు ఆఫ్ చేయాలన్నారు. వీధిలైట్లు పగలుపూట వెలగకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా వాటిని స్విచ్ ఆఫ్ చేయాలన్నారు. కొన్నిచోట్ల పగలు కూడా వీధిలైట్లు వెలుగుతూ ఉంటాయని వీటిని గమనించిన వారు తప్పకుండా స్విచ్ ఆఫ్ చేయాలన్నారు. ఇంధనాన్ని ఆదా చేసి జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. సహజంగా మనం ఇంట్లో వాడే పరికరాల వల్ల వచ్చే బిల్లులో



జండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ అరుణ్ బాబు

30 నుండి 40% ఫ్యాన్లకు, 10 నుండి 20% లైట్లు మిగతాది టీవీలు, కంప్యూటర్లకు లాంటి వాటికి వినియోగించడం వల్ల ఎక్కువ ఖర్చులు వస్తాయని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ ఇంధన పరిరక్షణ మరియు సంరక్షణకు దృఢ సంకల్పం కలిగి ఉండాలని తెలిపారు. ఆనంతరం ఏపీఎస్పీ డీసీఎల్ కదిరి డివిజన్ విద్యుత్ అధికారులు, సిబ్బందితో పాటు విద్యార్థినీ విద్యార్థులు ప్లే కార్డులు చేతపట్టుకొని "కరెంటు ఆదా చేద్దాం భావితరాలకు భరోసానిద్దాం," - విద్యుత్ పొదుపుతో ఇంధనం ఆదా, ఇంటింటా కరెంటు పొదుపు ఊరూరా వెలుగులు, మహోద్యమంగా విద్యుత్ పొదుపును తీర్చిదిద్దుదాం, విద్యుత్ విలువైనది వృధా కాకుండా కాపాడుదాం, స్టార్ రేటెడ్ గృహో పకరణాలతో కరెంట్ బిల్లు ఆదా ఇంధనం ఆదా.. అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఈ మోజెస్, ఏడిఈ శరవరన్, ఎఈ లు నారాయణమ్మ, శ్రీనా నాయక్, నారాయణ స్వామి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు


# ప్రభుత్వ పాలనలో సమూల మార్పులు చేసిన ముఖ్యమంత్రి జగన్ : ఎమ్మెల్యే

**కదిరి, మేజర్ న్యూస్** : మున్సిపాలిటీ లోని వలిషాబ్ రోడ్డు సచివా లయం పరిధి నందు ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వ పాలనలో సమూల మార్పులు తీసుకొచ్చారన్నా రు. జగనన్న తీసుకువ చ్చిన మార్పులతో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఒక రోల్ మోడల్ రాష్ట్రంగా నేడు నిలిచిందన్నారు. ఈ విషయాలన్నీ జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ప్రతి కుటుంబానికి జగన్మో హన్ రెడ్డి చేసిన లబ్ధిని వివరించి, వారి మద్దతును కోరామ న్నారు. రాబోయే ఎన్నికల్లో జగనన్నను మళ్ళీ గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పరిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొలిమి



జిలాన్, నాయకులు ప్రణీత్ రెడ్డి, నూరుల్లా, ఫయాజ్, ఖాసీం, రంగారెడ్డి, కృపాకర్ రెడ్డి, నాయకులు నౌషాద్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యార్థుల మేధో సంపత్తికి సైన్స్ ఫేర్ దోహదం

## - డిఈవో ఏ.నాగరాజు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : విద్యార్థుల్లోని మేదో సంపత్తిని పెంపొందించుకోవడానికి సైన్స్ ఫెయిర్ దోహదం చేస్తుందని డిఈవో ఏ.నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని రాజేంద్ర నగర పాలక ఉన్నత పాఠశాలల్లో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను డిఈవో ఏ.నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఉత్సాహాన్ని పెంపొందించటానికి, పిల్లల్లో వున్న మేధో సంపత్తి గుర్తించి ప్రోత్సహించటానికి ఒక వేదికగా సైన్స్ ఫెయిర్ ఉపయోగ పడుతుందన్నారు. మంచి ప్రాజెక్టులతో విద్యార్థులను పాల్గొనేలా తయారు చేసిన ఉపాధ్యాయులను డిఈవో అభినందించారు. డిప్యూటి డిఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీనివాసరావు ప్రసంగిస్తూ శాస్త్రీయ దృక్పథం పెంచేందుకు సైన్స్ మరియు గణిత ఉపాధ్యాయులు ఎంతో కృషి చేయాలని, భవి భారత శాస్త్రవేత్తలు పాఠశాలల్లోనే తయారవుతారని తెలిపారు.జిల్లా సైన్స్ అధికారి బాల మురళీ కృష్ణ ప్రసంగిస్తూ 326 ప్రాజెక్టులను విద్యార్థులు జిల్లాస్థాయికి 76 ప్రాజెక్టులను ఎంపికకేసారని, సైన్స్ పాఠాలు తరగతి గదిలో గాక ల్యాబ్‌లలో చెప్పినప్పుడు విజ్ఞానం విరాజిల్లుతుందన్నారు. ప్రస్తుతం పాఠశాలలకు సరఫరా చేసిన ఐఎఫ్‌పీ ప్యానల్, ట్యాబ్‌లతో సైన్స్ పాఠాలు వాస్తవ పదార్థాల దృశ్యాలతోనే పాఠాలు చక్కగా బోధించే అవకాశం కలిగిందని తెలిపారు.అనంతరం న్యాయనిర్ణేతలు గా వ్యవహరించిన ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు డా. రఘురాములు డా. రాజ శేఖర రెడ్డి ప్రదర్శనలో పాల్గొన్న 76 ప్రాజెక్టులను పరిశీలించి తొమ్మిదింటిని రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక జేశారు.అనంతరం జిల్లా విద్యా శాఖాధికారి రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికేట్ ప్రదానం చేశారు.



# గడపగడపకు మన ప్రభుత్వం



తాడిపత్రి మేజర్ న్యూస్ :తాడిపత్రి పట్టణ పరిధిలోని 16 వార్డ్ నందు గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో మంగళవారం 2వ రోజు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గడపగడపకు తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రభుత్వం పథకాలు ప్రజలకు లబ్ధి పొందుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఏకైక వైయస్సార్ ప్రభుత్వం అని తెలిపారు. ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి విభాగం గంగులకుంట కేశవరెడ్డి, పట్టణ విద్యార్థి విభాగంకాశీ మనోజ్, సచివాలయ సిబ్బంది, వైఎస్ఆర్సిపి నాయకులు, పాల్గొన్నారు.

## 2వ వార్డ్‌లో పర్యటించిన కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

పట్టణ పరిధిలోని 2వ వార్డులో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మంగళవారం పర్యటించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరికి అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గడపకి సంక్షేమ పథకాలు అందాలని జగనన్న ఆశయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువకులకు ఓటు నమోదు గురించి వివరించాలి..

## - జిల్లా ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ డి.మురళీధర్ రెడ్డి

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్** : యువ , బావి ఓటర్లకు ఓటు నమోదు గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి అని ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ డి.మురళీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం, పుట్టపర్తి పట్టణంలోని ప్రశాంతి గ్రామంలో మండల్ ప్రజా పరిషత్ పాఠశాల నందు 107 పోలింగ్ కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాగ్యరేఖ తాహసిల్దార్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ మాట్లాడుతూ 1.1.2024 తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ప్రతి ఒక్కరికి నూతన ఓటరుగా గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోలింగ్ కేంద్రం నందు నూతన ఓటర్లుగా రాహుల్, కులయప్ప, యోగేశ్వరను ఓటు నమోదు పై ఫారం -6, ఎలా భర్తీ చేశారు అడిగి తెలుసుకున్నారు, అలాగే ఫారం -7 ఇటీవల మరణించిన వీరాంజనేయమ్మ ఓటును ఎలా తొలగించారు, అడిగి తెలుసుకున్నారు, ఫారం 8 కింద పేరులలో, చేర్పుల మార్పులలో పదో తరగతి సర్టిఫికెట్ అర్హతగా గుర్తించి క్షుణ్ణంగా పరిశీలించి, పంచినామా నిర్వహించి ఓటర్ తొలగించాలని తెలిపారు. ఎక్కడ కూడా బలవంతంగా ఓట్లు తొలగించరాదని బిఎల్ఓ లను ఆదేశించారు. పేర్లు చేర్చడం అభ్యంతరాలు క్లైమలను జాగ్రత్తగా పరిశీలించి తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ నరసింహులు, బిఎల్ఓ పాల్గొన్నారు.



# అంగన్వాడిల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**- ధర్మవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ముసుగు మధు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అంగన్వాడి టీచర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం వెంటనే చొరువ చూపి, పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ధర్మవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం గత ఎనిమిది రోజులుగా అంగన్వాడి కార్మికులు ఉద్యోగులు చేస్తున్న నిరాహార దీక్షకు సిపిఐ పార్టీ తరపున నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తో పాటు సిపిఐ పట్టణ కమిటీ పూర్తి మద్దతును తెలియజేసింది. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధు మాట్లాడుతూ అంగన్వాడి ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్ల కోసం ఎనిమిది రోజులుగా అంగన్వాడీ కార్మికులు దీక్షలు చేస్తున్న ప్రభుత్వ స్పందన లేకపోవడం, చర్చలకు పిలవకపోవడం దారుణమని ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు దీక్షలు చేస్తున్న పట్టి పట్టనట్లు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవహరించడం పట్ల వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. నేడు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కావాలనే నాన్పుడు ధోరణి అవలంబించడం



సరైన పద్ధతి కాదని తెలిపారు. ప్రభుత్వ వైఖరి మార్చుకోకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి రమణ, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటస్వామి, కార్యదర్శి వెంకటనారాయణ, సభ్యులు పోలా లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, సురేష్, వివిధ విద్యార్థి సంఘం యువజన సంఘం నాయకులు, ఏఐఎస్బి పోతులయ్య, టిప్పు సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు సంపూర్ణ మద్దతు

**-ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్**

**రామగిరి మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమ్మెకు ఏపీటీఎఫ్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోణంకి అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం రామగిరి మండల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోణంకి అశోక్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి హరిబాబును కలిసి తమ సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం అయినది. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చి నేటికీ క్రమబద్ధీకరించకపోవడం అన్యాయమని, సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇచ్చిన హామీ మేరకు ఒప్పంద ఉద్యోగులందరికీ క్రమబద్ధీకరించాలని అన్నారు. విద్యాశాఖ సమగ్ర శిక్షణలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ



15 డిమాండ్లతో డిసెంబర్ 20వ తేదీ నుంచి చేపడుతున్న సమ్మెకు ఏపిటిఎఫ్ మద్దతు తెలుపుతుందని వారు తెలిపారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన కోరికలను పరిష్కరించి సమ్మె విరమణ కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆజాద్ ,రాజశేఖర్, గాయత్రి ,వారాదప్ప, ముత్యాలప్ప, లక్ష్మీనారాయణ, ఏపీటీఎఫ్ నాయకులు గంగిరెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# "బాలికల భద్రత సామాజిక బాధ్యత"

**-బాల్య వివాహాలు అరికడదాం - ఆడబిడ్డలను కాపాడదాం**

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి గ్రామములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆర్.డి.టి, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "బాలికల భద్రత సామాజిక భాధ్యత" అనే కార్యక్రమం ఆర్డిటి సెక్టార్ టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా చిన్నారులకు లఘుచిత్రాల ద్వారా ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి ( బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, మంచి మరియు చెడు స్పర్శలు ) అనే విషయాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళ్యాణదుర్గం ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి అధికారిని లక్ష్మి ప్రసన్న, మండల అభివృద్ధి అధికారి దాసా నాయక్, మండల విద్యాధికారి కృష్ణ నాయక్ విచ్చేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్రరూపం దాల్చిందని బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని బాలలను మరియు వారికున్న హక్కులను ( జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు మరియు భాగస్వామ్యపు హక్కు ) కాపాడవలసిన భాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని తెలియజేశారు. ముఖ్యంగా చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలుపుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియజేశారు అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన, సహకరించిన మరియు హాజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు ఇందుకు గాను రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండు విధింప బడుతాయి అని తెలియజేస్తూ ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100 మరియు 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేస్తూ కర్నాటక సరిహద్దు మండలాల్లో బాలల హక్కుల పరిరక్షణ కోసం ఆర్ డి టి సంస్థ ఏర్పాటు చేస్తున్నటువంటి అవగాహన కార్యక్రమాలు తల్లిదండ్రుల మరియు పిల్లల ఆలోచనలలో మంచి మార్పును తీసుకొస్తుందని వారు కొనియాడారు. ఆర్డిటి సెక్టార్ టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ కర్ణాటక సరిహద్దు మండలాల్లో ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ముందస్తు చర్యగా గ్రామ స్థాయిలో మరియు పాఠశాల, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అందులో ముఖ్యంగా బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, మంచి స్పర్శ మరియు చెడు స్పర్శ వలన కలిగే అనర్థాలను లఘు చిత్రాల ద్వారా తల్లిదండ్రులకు మరియు చిన్నారులకు అర్థమైయ్యే విదంగా అవగాహన కల్పిస్తున్నామని కాబట్టి అమ్మాయిలు తల్లిదండ్రులకు నమ్మకాన్ని ఇస్తూ చదువు మీద దృష్టి పెట్టి బాగా చదువుకోవాలని తెలియజేశారు. అంతే కాకుండా ప్రభుత్వము మరియు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పని చేసినపుడే బాల్య వివాహ వ్యవస్థను రూపు మాపవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రామంజినమ్మ, ఇంచార్జి ప్రదానోపాధ్యాయులు నరసింహ మూర్తి, ఉపాధ్యాయులు స్వరూప, ఝాన్సిలక్ష్మి మరియు చిన్నారులు పాల్గొన్నారు.



## పిజెఆర్ క్యాలెండర్

# ఆవిష్కరించిన మాజీ ముఖ్యమంత్రి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలుపెరుగని శ్రామికుడు నిరంతరం ప్రజల కోసం పనిచేసే నాయకుడు చంద్రబాబు ఏదైనా పని మొదలు పెడితే అడ్డంకులు రాకుండా ఎల్లప్పుడు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఉద్దేశంతోనే గుంతకల్లు నియోజకవర్గం టీజేఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి పిజెఆర్ నూతన క్యాలెండర్ ను మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు.



అనంతరం పీజే వ్యవస్థాపకుడు మాట్లాడుతూ ఈ నూతన క్యాలెండర్లో చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి గురించి వివిధ పథకాల గురించి ప్రజలకు అందరికీ తెలిసేలా క్యాలెండర్లో ప్రచురించడం చాలా సంతోషంగా ఉంది వీటితోపాటు పీజేఆర్ ట్రస్ట్ సేవలు పామిడి గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాలు ఉచిత అంబులెన్సు బస్సులు జిల్లా అనేక సేవా కార్యక్రమాలను కూడా ఈ క్యాలెండర్ లో ప్రచురించారు. ఏది ఏమైనా 2024లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే అందరికీ బాగుంటుందని తెలియజేశారు.

# స్కోర్ ఎగ్జామ్ లో విజేతలకు బహుమతులు




**తాడిపత్రి మేజర్ న్యూస్:** పట్టణంలోని కాలువ గడ్డ వీధిలో ఉన్న శ్రీ చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నేషనల్ వైడ్ స్కోర్ ఎగ్జామ్ పోటీలు నిర్వహించారు. స్కోర్ ఎగ్జామ్ లో విజేతలకు బహుమతులు అనంతపురం జిల్లాలో కార్యక్రమంమంగళవారం నిర్వహించారు. పోటీలో విజేతలకు బహుమతులు అందజేయడానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ అన్బురాజన్, శ్రీ చైతన్య టెక్నో పాఠశాల జిల్లా ఏజిఎం సుబ్బారెడ్డి పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులకు జిల్లా ఎస్పీ అన్బురాజన్ చేతుల మీదుగా 1,19,000 రూపాయలు నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ విజేతల్లో తాడపత్రి పట్టణానికి చెందిన సి. జ్ఞానేశ్వర్ పదవ తరగతి, పి మణిశ్వని ఆరో తరగతి విద్యార్థులు కూడా నిలిచారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో తల్లిదండ్రుల యొక్క ఆశయాలను మీ లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల శ్రీ చైతన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల వంటా వార్పు



**తనకల్లు, మేజర్ న్యూస్ :** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్క రించా లని కోరుతూ రాష్ట్రవ్యా ప్తంగా జరుగుతున్న అంగ న్వాడీల ధర్నాలలో తనక ల్లు మండల కేంద్రంలో గత 8 రోజు లుగా సిఐటియు నాయకులు, అంగ న్వాడి కార్యకర్తలు ఆయాల యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం కొనసా గిస్తూన్నారు. ఇందులో భాగంగా మంగళవారం దాదాపుగా 150 మంది తో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు వంటావార్పు కార్యక్ర మంలో పాల్గొని దీక్షల ను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి 26,000 వేతనం చెల్లించాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని పేర్కొన్నారు. సుప్రీం కోర్టు తీర్పును అనుస రించి గ్రాడ్యుటి చెల్లిం చాలని కోరారు. ఇప్పటికైనా తమ సమస్యలను గుర్తించి తామడు గుతున్న డిమాండ్లను తీర్చాలన్నారు. లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో తమ ధర్నాను, దీక్షలను ఉధృతం చేస్తామ న్నారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు నాయకులు వివి రమణ, శివన్న, వేమన్న, అంగన్వాడి యూనియన్ నాయ కులు భాగ్యమ్మ, నాగలక్ష్మి లతో పాటు మండలంలోని అంగ న్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## బీటెక్ విద్యార్థిని కవిత ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలి

### – అంబేద్కర్ విగ్రహం వద్ద ఐక్య విద్యార్థి సంఘాల నిరసన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : బుక్కరాయసముద్రం మండలంలోని ఎస్ ఆర్ ఐ టి ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కవిత ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ,ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఓబులేష్, జనసేన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సిద్దు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య మాట్లాడుతూ ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో గతంలో ఫుడ్ పాయిజన్గాని ఏ సంఘటనలు జరిగినా కూడా ఆ కళాశాల వైపు విద్యాశాఖ అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదని మండిపడ్డారు. ప్రధానంగా ఆ కళాశాల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి భర్త ఆలూరు సాంబశివారెడ్డి ప్రభుత్వ విద్య శాఖ సలహాదారుడుగా ఉన్నారు. కాబట్టే జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు ఆ కళాశాలలో ఏం జరిగినా కూడా అటువైపు పోరని మండిపడ్డారు.. ఆ కళాశాలలో విద్యార్థులను మానసికంగా వేధిస్తూ సరిగా చదవకపోయినా మీకు ఇంటర్నల్ మార్క్స్ కట్ చేస్తాం అని కొంతమంది విద్యార్థులను వేధిస్తున్నారని నాయకులు తెలిపారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉమా మహేష్ వంశీ మంజు రారాజు పవన్ హర్ష చైతు, ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు, గిరి ,శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై కదం తొక్కిన అంగన్వాడీలు



అమడగూరు, మేజర్ న్యూస్: అంగన్వాడి ఉద్యో గులు తమ న్యాయ మైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత ఎనిమిది రోజులుగా నిరవధిక సమ్మె చేపట్టిన ప్రభు త్వం అంగన్వాడి ఉద్యోగుల పైన నిరం కుశ వైఖరికి నిరసనగా మంగళవారం నల్లమాడ, ఓడి చెరు వు, అమడగూరు మండలాల అంగ న్వాడి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కదం తొక్కా రు. తొలుత అంగన్వా డి కార్యకర్తలు ప్లకార్డులను చేతబట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. బస్టాం డ్ ప్రాంతంలో మానవ హారం ఏర్పాటుచేసి తమ నిరసన తెలిపారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద రెండు గంటలపాటు ధర్నా కార్యక్రమం చేప ట్టారు. ఈ ధర్నా కార్య క్రమానికి సిఐటియు నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా అంగ న్వాడి కార్యకర్త లు, సిఐటియు నాయకులు మాట్లాడుతూ అంగ న్వాడి ఉద్యోగుల న్యాయమైన సమస్య లు పరిష్కరించాలని గత వారం రోజులుగా వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమా లు చేపట్టిన ప్రభుత్వం మాత్రం అంగన్వాడి ఉద్యోగులపై నిరంకుశ వైఖరి అవలంబిస్తుం దన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం 26వేల రూపా యలు మంజూరు చేయాలని, ప్రభు త్వాలు అంగన్వాడి ఉద్యోగుల పై కక్ష సాధింపులకు పాల్ప డుతుందని వారు ఆరోపించారు. అలాగే అంగనవాడిల న్యాయ మైన కోర్కులైన పనికి తగ్గ వేతనం, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్, తదితర డిమిండ్లతో కూడిన వినత పత్రాన్ని తహసి ల్దార్ వెంకట్ రెడ్డికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడి కార్యకర్తలు, సిఐటియు నాయ కులు, ప్రజా సంఘాల నాయకులు, తదితరు లు పాల్గొన్నారు.

## ఘనంగా అంబికా లక్ష్మినారాయణ పుట్టినరోజు వేడుకలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : హిందూపురం టిడిపి సీనియర్ నేత అంబికా లక్ష్మినారాయణ పుట్టి నరోజు వేడుకలు అభి మానులు మంగళ వారం హిందూపురం కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. వాల్మీకి సేవాదళ్ కదిరి నియో జకవర్గ అధ్యక్షుడు తలారి చలపతి పుష్ప గుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారం..

### – కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున



తాడిపత్రి మేజర్ న్యూస్: నా శ్రమ ప్రజా సమస్యల పరిష్కారం అని తాడిపత్రి పట్టణంలో 30 వార్డ్ భగత్ సింగ్ నగర్ నందు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున ప్రాతినిత్యం పరిశుభ్రత కోసం పాటుపడుతూ ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా గత కొంతకాలంగా వీధిలైట్లు పాడైపోయి వార్డు లో రాత్రి సమయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్య పరిష్కారం కోసం మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి సహ కారం మేరకు మంగళవారం పాడైపోయిన వీధిలైట్ల తొలగించి కొత్త లైట్లు ఏర్పాటు చేశారు. సమస్య పరిష్కారంతో వార్డులో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## భిక్షాటన చేస్తూ అంగన్వాడీల నిరసన



మడకశిర మేజర్ న్యూస్ : తమ న్యాయపరమైన డిమాండ్ల సాధనలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మెండి వైఖరిని నిరశిస్తు మంగళ వారం అంగన్ వాడీలు వినూత్నంగా పట్టణంలో బిక్షాటన చేపట్టి నిరశన చేపట్టారు. అనంతరం స్థానికఐసిడిఎస్ కార్యాలయం ఆవరణంలో వంట వార్పు చేపట్టి ఆవరణంలో సహపంక్తి భోజనాలు చేసి కదం తొక్కారు. ఈ సందర్భంగా అంగన్వాడిలు మాట్లాడుతూ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను విరమించుకోబోమని తెలిపారు.తమ డిమాండ్లను వెంటనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిష్కరిం చాలని డిమాండు చేశారు. బిక్షాటన సందర్భంగా పట్టణంలోని అమరాపురం బస్టాండులో అంగన్వాడీలు ప్రతి అంగళ్లకు తిరిగి బిక్షటన చేపట్టారు. అంగన్వాడీల చేస్తున్న సమ్మె పోరుకు సంఘీభావంగా ఆశ వర్కర్ల యూనియన్ అధ్యక్షురాళ్ళు సౌభాగ్య ,మహాలక్ష్మి , అంజమ్మ . కళావతి . జయలక్ష్మి . స్వర్ణలత లు మద్దతు నించారు. బిక్షాటన నిరశన కార్యక్రమంలో అంగన్ వాడీల జిల్లా నాయకురాలు శ్రీదేవి, తాలూకా అధ్యక్షురాలు ఉషా ,పద్మలు మాట్లాడుతూ సమ్మె ప్రాథమిక హక్కని, అయితే అంగన్వాడీలపై ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతి నిధులు బెదిరింపులకు పాల్పడడం హేయమైన చర్య ని విమర్శించారు. పలు దఫాలుగా చర్చలు సఫలం కాని పక్షంలో అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారని పాలకులు గమనించాలని కోరారు. అంగన్వాడీలు అడుగుతున్నది గతంలో జగన్మోహన్రెడ్డి ఇచ్చిన హామీల అమలునేనని చెప్పారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు, పెన్షన్ అమలు చేయాలని, ఉద్యోగ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మరో ప్రక్క అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి సిపిఐ, సిపిఎం, ఎఐటియుసి, సిఐటియు, పార్టీలు, సంఘాల అండ ఉంటోందని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ ఐక్యంగా పట్టుదలతో పోరాడాలనిపిలుపునిచ్చారు. బెదిరింపులకు ఎవరూ లొంగొద్దన్నారు. ఇంటి తాళాలు పగలగొట్టిన వారిని దొంగలంటారని ప్రభుత్వం తన కార్యాలయాల తాళాలను తానే పగులు కొట్టుకోవడాన్ని ఏమంటారు రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞతకే వదిలేస్తామని వారు తెలిపారు. తెలంగాణ కంటే జీతం రూ 1.000 అదనంగా ఇస్తానని ఇచ్చిన హామీని జగన్మోహన్ రెడ్డి గుర్తు తెచ్చుకోని అమలు అయ్యేలా చూడాలన్నారు. గతంలో అంగన్వాడీలు ఎన్నో పోరాటాలు చేసి తమ సమస్యలను పరిష్కరించు కున్నారని , ఈ విషయలలో ఎన్నో ప్రభుత్వాల మెడలు వంచని సంఘటనలున్నా యన్నారు . ఇప్పటికైనా సానుకూలంగా స్పందించకుంటే వైసిపి పార్టీ భవిషత్ లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## న్యాయమైన డిమాండ్లను అంగీకరించేవరకు సమ్మె..

### – వంట వార్పు చేపట్టిన అంగన్వాడీ కార్యకర్తలు



అగళి మేజర్ న్యూస్ : అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే పరిష్కరించాలని అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం వంటావార్పు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మె ప్రాథమిక హక్కని, అయితే అంగన్వాడీలపై ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు బెదిరింపులకు పాల్పడడం సిగ్గు చేటని విమర్శించారు. పలు దఫాలుగా చర్చలు సఫలం కాని నేపథ్యంలోనే అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారని గమనించాలని కోరారు. గతంలో జగన్మోహన్రెడ్డి ఇచ్చిన హామీల అమలు చేయాలని కోరుతున్నమన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు, పెన్షన్ అమలు చేయాలని, ఉద్యోగ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కంటే జీతం రూ 1.000 అదనంగా ఇస్తానని ఇచ్చిన హామీని జగన్మోహన్ రెడ్డి గుర్తు తెచ్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వెంకమ్మ, జయమ్మ, రమామణి, శిల్ప, నరసమ్మ, భాగ్యమ్మ రంగమ్మ, రమాదేవి, అనిత లక్ష్మి శ్రీదేవి,సుధారాణి,లక్ష్మీ, మంజమ్మ, అంగన్వాడి కార్యకర్తలు సహాయకులు పాల్గొన్నారు.

## గిరిజనుల హక్కుల పరిరక్షణకు కృషి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎమ్మెల్యే అనంత వెంకట్రాం రెడ్డి నివాసంలో గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి మల్లికార్జున నాయక్ ఆధ్వర్యంలో వచ్చేనెల 7వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే గిరిజన శంఖారావం గోడపత్రికలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకట్రామి రెడ్డి మాట్లాడుతూ గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. గిరిజనులు హక్కుల పరిరక్షణ ధ్యేయంగా కలిసికట్టుగా ముందుకెళ్తే మరింత అభివృద్ధి చెందుతారని అన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో వైసిపి నగర అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సాకే ఆనంద్ నాయకులు మరియు జిపిఎస్ రాయలసీమ నాయకుడు భాస్కర్ నాయక్ మరియు సుమతి భాస్కర్ నాయక్ జిపిఎస్ నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మోడల్ టెస్టు, మెటీరియల్స్ పంపిణీ..

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లా వ్యాప్తంగా వాల్మీకి, బోయ సామాజికి వర్గానికి చెందిన డిగ్రీ ఉత్తీర్ణత సాధించి గ్రూప్ 2కు సన్నద్ధమయ్యే విద్యార్థులకు వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా మోడల్ టెస్ట్పేపర్లు, స్టడి మెటీరియల్స్ పంపిణి చేయనున్నట్లు ఆ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డా. ఆర్సి కుల్లాయప్ప, ప్రధాన కార్యదర్శి ఏ.చైతన్యకుమర్, కోశాధికారి జి.పవన్ కుమర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరంలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ఈ అవకాశం ఉందన్నారు. ప్రిలిమ్స్ మోడల్ టెస్ట్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన వారికి మెటీరియల్ అందచేయడం జరుగుతుందని, అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 23 లోపు వివరాలను సెల్ నెం. 9440774519, 8309090406కు తెలి య జేయాలన్నారు. విద్యార్థులు డిగ్రీ మార్కుల జాబితా, కుల ధృవీకరణ జిరాక్స్ కాపీలనుపై నెంబర్లకు వాట్సాప్లో వారు తెలిపారు.

## యువగళం విజయోత్సవ సభకు వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్ర ముగిసిన సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహిస్తున్న విజయోత్సవ ర్యాలీకి తెలుగు తమ్ముళ్లు భారీగా తరలి వెళ్లారు. మంగళవారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పిలుపుమేరకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి భారీగా టిడిపి శ్రేణులు తరలి వెళ్లారు. పలువురు నాయకులు కార్యకర్తలు పార్టీ ఏర్పాటు చేసిన ప్రత్యేక రైలు లో తరలి వెళ్ళగా మరికొందరు తమ సొంత వాహనాలలో బయలుదేరి వెళ్లారు. ఇప్పటికే కొందరు నాయకులు విశాఖపట్టణం చేరుకున్నారు. టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తన అనుచరులతో విజయోత్సవ సభకు వెళ్లి తాడేపల్లి లో టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులను సామకోటి ఆది లోకేష్ కు వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సామకోటి ఆది నియోజకవర్గంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించినట్లు తెలిసింది. మాజీ మంత్రి పల్లె బెంగళూరు నుంచి విమానంలో బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలో దాదాపుగా 3200 కిలోమీటర్లు దిగ్విజయంగా పాదయాత్ర ముగిసిన సందర్భంగా విజయోత్సవ సభలో కూడా పాల్గొనడానికి విజయవంతం చేయడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేశారు.



## వినియోగదారుల వారోత్సవాలపై అవగాహన

అనంతపురము సిటి మేజర్ న్యూస్ : జాతీయ వినియోగదారుల దినోత్స వం సందర్భంగా మంగళవారం నగరంలోని జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కార్యాలయంలో అగా హన కార్యక్రమం నిర్వహించా రు. ముఖ్య అతిథిగా డీసీఐసీ ప్రెసిడెంట్ రవీంద్రనాథ్‌రెడ్డి, రీజనల్ మెంటర్ నబీరసూల్, వినియోదారుల సం ఘం సభ్యులు మోహన్, ఫుడ్ సేఫ్టీ అధికారిణి తస్లీమ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తస్లీమ్ మాట్లాడుతూ వినియోగదారులు ఎక్కడైనా వస్తువులు, ఆహారం కొనుగోలులో నాణ్యత లోపిస్తే వెంటనే గట్టి ప్రశ్నించాలని సూచించారు. వినియోదారుల హక్కులు, చట్టం ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు.



## పేకాట స్థావరంపై దాడి..

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తిరుమలయ్య గారి పల్లి గ్రామ పరిసరాల్లో రాబడిన సమాచారం మేరకు పేకాట స్థావ రంపై ఎస్సై రాజశేఖర్ తన సిబ్బందితో దాడి చేశారు. ఎనిమిది మంది పేకాట రాయు ళ్లను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి రూ.13,100 నగదు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ తెలిపారు.

## వారంలోపు దళితుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించకపోతే నగర బంద్..

### - ఎస్సీ,ఎస్టీ అఖిల పక్ష కమిటి నాయకులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం కురుగుంట గ్రామంలోని సర్వే నెం. 41, 41-1, 41-బిలో ఎమ్మార్పీఎస్ నాయకులకు కేటాయించిన ఇళ్ల స్థలాల సమస్యను వారంరోజుల్లో పరిష్కరించకపోతే నగర బంద్ చేపడతామని ఎస్సీ,ఎస్టీ అఖిల పక్ష కమిటి నాయకులు హెచ్చరించారు. మంగళవారం కురుగుంట గ్రామంలో ఎస్సీ,ఎస్టీ అఖిల పక్ష కమిటి రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కురుగుంట పంచాయితీలో ఎంఆర్పిఎస్ కార్యకర్తలకు 279 మందికి పట్టాలు ఇచ్చారని, ఆర్డిటి వరకు కూడా ఇల్లు కట్టించాలని రూ.3,3000 డిపాజిట్ కూడా చెల్లించామన్నారు.అయితే కొంత ఆలస్యమైన ప్రభుత్వం ఇచ్చిన పట్టాల విషయంలో ఇబ్బంది రాకుండా హైకోర్టు డబ్ల్యుపి 14 61 హైకోర్టు ఆర్డర్స్ అనుకూలంగా వచ్చిందని, అయితే ఈ లోపు వైసీపీ నాయకులు దళితులకు ఇచ్చిన స్థలాలను కాజేయాలని చూస్తున్నారని, ఎట్టిపరిస్థితుల్లోనూ ఇళ్ల స్థలాలను వదులుకోమని, ఎంతవరకైనా పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు దాసగానే కులాయప్ప, కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్,ఎమ్మార్పీఎస్ ఆంజనేయులు, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న పెద్దన్న, యు. రమణ,ఎల్ఆర్పిఎఫ్ నుంచి. నూతిమడుగు గోవిందరెడ్డి ,ఫోరం మల్లన్న, మాల మహానాడు అధ్యక్షులు మాల ఓబులేసు, .ఎం ఎస్ పి.మహిళ నాయకురాలు స్వతంత్ర కుమారి, బీసీఆర్ దాసు, కేబి మధు మాదిగ రామకృష్ణ,ఆది,రాము కుమార్,మల రాముడు, కొల్లాయప్ప, ఓబులపతి, కొండయ్య, పెద్దలయ్య పెనుగొండ రామంజి, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థిని మృతిపై విచారణ జరిపించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్ఆర్ఐటి కళాశాలలో బీటెక్ విద్యార్థిని కవిత ఆత్మహత్యపై విచారణ జరిపించాలని నగరంలోని మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళ్ళకు నల్ల బ్యాడ్జీలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్, ఐసా జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఆలాం, పిడిఎస్ఓ జిల్లా కన్వీనర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని నిన్నటి రోజు కళాశాల అనుబంధ హాస్టల్ లో ఆత్మహత్యకు పాల్పడడం జరిగిందనీ, విద్యార్థిని మృతి పైన సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోని కళాశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బండారు శంకర్ ఐసా కమిటీ సభ్యులు షామీర్,నరేష్,హర్ష,నీరజ,సంధ్య,మనీషా, పిడిఎస్ఓ నాయకులు సందీప్, అనిల్, నవీన్, జస్వంత్, క్రిష్టిబాబు, ఆది పాల్గొన్నారు.



## మూడుసార్లు ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు చేసింది ఏంటి?

- వైసీపీ అధికారంలోకి వచ్చాకే సంక్షేమం, అభివృద్ధి
- రూ. 800కోట్లతో అనంతపురం నగరాన్ని అభివృద్ధి చేసాం
- అప్పటికీ, ఇప్పటికీ తేడాను ప్రజలు గమనించండి
- రాజకీయాలకు అతీతంగా ప్రతి ఇంటికి పథకాలు
- వై ఏపీ నీడ్స్ జగన్‌లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రజలు చంద్రబాబు ను విశ్వసించి. మూడు సార్లు ముఖ్యమంత్రి ని చేస్తే, రాష్ట్ర ప్రజలకు ఆయన చేసింది ఏమిటని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో కొందరికే సంక్షేమ పథకాలు అందితే.. నేడు జగన్మోహన్ రెడ్డి సారధ్యం కుల, మత, రాజకీయాలకు అతీతంగా పథకాలను ప్రతి ఇంటికి చేరుస్తున్నా మని చెప్పారు. మంగళవారం సాయంత్రం నగరంలోని సంఘమిత్ర కాలనీలోని 74 సచివాలయాల పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాలు, అభి వృద్ధి పనులకు సంబంధించి బోర్డులతో పాటు వైసీపీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ అధికారంలోకి వచ్చాక రూ.800 కోట్లతో అనంతపురం నగర రూపురేఖలను మారుస్తున్నా మని తెలిపారు. తాము ఓటు బ్యాంకు రాజకీయాల కోసం పని చేయడం లేదని, ప్రజల శ్రేయస్సే తమకు ముఖ్యమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జనవరి నుంచి పింఛన్ మొత్తాన్ని రూ.3 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. చంద్రబాబు 14 ఏళ్ల సీఎం గా పని చేసి ఏనాడూ ప్రజల సంక్షేమం గురించి ఆలోచించలేదని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం అవ్వకపోతే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని తెలిపారు. పేదలకు మంచి జరిగితే ప్రతిపక్ష నేత చంద్రబాబు ఓర్వలేరని అన్నారు. పేదల పిల్లలు ఇంగ్లిష్ మీడియం చదువు అభ్యసించాలని ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెడితే దాన్ని కూడా టీడీపీ, జనసేన నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారని తెలిపారు. అలాంటి నాయకులు ఈ రోజు ఓట్ల కోసం తాము కూడా పథకాలు తెస్తామంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. పేదలకు అత్యంత ఖరీదైనవి విద్య, వైద్యం అని.. ఈ రెండిరటినీ ప్రజలకు చేరువ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదని చెప్పారు. తాజాగా ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచి నూతన కార్డులు జారీ చేస్తున్నామన్నారు. నాలుగు న్నరేళ్ల క్రితం అనంతపురం ఎలా ఉండేది? ఇప్పుడు ఎలా ఉంది? అని ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీలు కల్లిబొల్లి కబుర్లు చెబుతారని, వీటిని నమ్మొద్దని తెలిపారు. అనంతపురంలో జరిగిన మార్పును గమనించాలని కోరారు. మేయర్ వసీం, క్లస్టర్ కన్వీనర్ మధుసూదన్ గౌడ్, జేసిఎస్ కన్వీనర్ వీరా రామకృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి, మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్, కార్పొరేటర్ కొండ్రెడ్డి రాధా, నాయకులు నిహార్ రెడ్డి, శ్రీనివాసులు, లోకనాథ్ రెడ్డి, నరసింహులు, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ వర్కర్లకు మేలు చేస్తున్నది జగనన్న ప్రభుత్వం మాత్రమే

### - జడ్పిటిసి నీలం భాస్కర్



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : చంద్రబాబు 14 సంవత్సరాల పరిపాలన కాలంలో అంగన్వాడీల కోసం ఈ మంచి పని చేశాము అని ధైర్యంగా చెప్పగలిగే దమ్ము ఈ తెలుగుదేశం నాయకులకు లేదనీ బుక్కరాయసముద్రం జడ్పిటిసి నీలం భాస్కర్ విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు మంచి జరిగిందనీ, అంటే అది కేవలం జగనన్న ప్రభుత్వంలో మాత్రమే. గతంలో అంగన్వాడీ వర్కర్లు చాలీచాలని జీతాలతో ఎంతో దయనీయమైన పరిస్థితుల మధ్య అంగన్వాడీ సెంటర్లను నడిపే వాళ్ళు కానీ జగనన్న ప్రభుత్వం వచ్చాక అంగన్వాడి సెంటర్ల రూపురేఖలు మారిపోయాయన్నారు. అంగన్వాడీ వర్కర్ల జీతాలు పెంచుతూ నాడు నేడు ప్రోగ్రాం కింద అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తూ మన పిల్లలకు సరైన పౌష్టికాహారాల అందిస్తూ దేశంలోనే గర్వంగా చెప్పుకునే విధంగా ఈరోజు అంగన్వాడి సెంటర్లు నడుస్తున్నాయన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో అంగన్వాడీ కార్యకర్తలను గుర్రాలతో తొక్కించి మహిళా పోలీసులతో జుట్టు పట్టి లాగి, చాలా కర్కశంగా వ్యవహరించిన సందర్భాలు ఉన్నాయి. 14 సంవత్సరాలు తెలుగు దేశ ప్రభుత్వం అధికారంలో ఉండి అంగన్వాడీ వర్కర్ల కోసం మా హయాంలో ఈ మంచి పని చేసాము అని ధైర్యంగా చెప్పుకో లేని స్థితిలో ఈ తెలుగుదేశం నాయకులు ఉన్నారు. ప్రతి సందర్భాన్ని రాజకీయంతో ముడిపెడు తూ పైశాచిక ఆనందాన్ని పొందాలనుకున్న ఇలాంటి ప్రతిపక్ష నాయ కులు ఉండటం మన యొక్క దౌర్భాగ్యమన్నారు.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాకముందు చంద్రబాబు హయాంలో అంగన్‌వాడీ వర్కర్ల జీతం నెలకు రూ. 7 వేలు, హెల్పర్లకు రూ. 4,500 మాత్రమే పొందేవారు. కానీ జగనన్న ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన మొదటి మూడు వారాల్లోనే వారికి జీతాలు పెంచుతూ ప్రభుత్వం జీవోఎంఎస్ నంబర్ 18 జారీ చేసింది. అంగన్‌వాడీ వర్కర్ల జీతా లు నెలకు రూ 7 వేలు నుంచి రూ. 11,500కు అలాగే హెల్పర్లకు జీతాలు నెలకు రూ. 4,500 నుంచి రూ. 7 వేలకు పెంచుతూ 2019 జూన్ 26న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. గత ప్రభుత్వంలో అంగన్‌వాడీలకు పదోన్నతులు లేవు అసలు వారిని పట్టించుకున్న పాపాన పోలేదు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా జగనన్న ప్రభుత్వమే ప్రమోషన్లు ఇచ్చి 560 గ్రేడ్%--%2 సూపర్ వైజర్ పోస్టులను భర్తీ చేసింది. ఈ సూపర్‌వైజర్ పోస్టులకు పరీక్షలు రాసే వయో పరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచి ఎక్కువ మందికి అవకాశం కల్పించిం దన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల సేవలను ఒకే గొడుగు కిందకు తెచ్చి పర్యవేక్షించడంతో పాటు వర్కర్లు, హెల్పర్లకు వార్షిక సెలవులు, ప్రసూతి సెలవులు, పదవి విరమణ సమయంలో ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహం పాటు బీమా సౌకర్యం కల్పించి భరోసా ఇస్తున్నాది జగనన్న మాత్రమేనీ తెలిపారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

తాడిపత్రి మేజర్ న్యూస్ : వికసిత్ భారత్ సంకల్ప యాత్ర తాడిపత్రి మండలంలోని భోగసముద్రం గ్రామం లో సోమవారం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడిపత్రి హాజరయ్యారు. నరేంద్ర మోడీ అధికారం చేపట్టినట్టునుండి దేశంలో ఉన్నటువంటి పేద బడుగు బలహీన వర్గాల కోసం ప్రవేశపెట్టిన టువంటి అనేక సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఉచిత గ్యాస్ కనెక్షన్, అంగన్వాడి ద్వార బాలింతలకు,చిన్న పిల్లలకు పోషక ఆహారం, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ఉచిత రేషన్ బియ్యం, సుకన్య సంవృద్ధి యోజన పథకం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పేద ప్రజల ఇల్లు నిర్మించి ఇవ్వడం, 18 రకాల చేతి వృత్తులు ప్రవేశ పెట్టిన విశ్వకర్మ యోజన పథకాల పై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ అధ్యక్షులు



మైదుకూరు ఆంజనేయులు, భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మందల శివ,కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి బాల కాంబగిరి,తాడిపత్రి యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఈశ్వర్ రాజు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహా విష్కరణను జయప్రదం చేయండి – జడ్పీటీసీ నీలం భాస్కర్



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండలం లోని కొర్రపాడు సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఈనెల 21వ తేదీన ఉదయం 10:00 గంటలకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చేతుల మీదుగా, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ సృష్టికర్త భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారనీ, జయప్రదం చేయాలని మండల జడ్పిటిసి నీలం భాస్కర్ పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు రాజకీయ ప్రాధాన్యత, ప్రజల సాధికారత కోసం, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమానికి అంబేద్కర్ అభిమానులు, దళిత బాంధవు లు, నాయకులు కార్యకర్తలు, పార్టీ అభిమానులు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగభూషణ, గంగరాజు, ఎస్టి సెల్ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ పోస్టుకు నోటిఫికేషన్

నల్లచెరువు,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఓ రువాయి గ్రామంలో వివిధ కారణాలు వలన ఖాళీ అయిన పోస్ట్ భర్తీకి నోటిఫికేషన్ ను ఎంపీడీవో శకుంతల మంగళ వారం విడుదల చేశారు. దరఖాస్తు చేసుకునేవారు 10వతరగతి ఉత్తర్ణులై, యస్.సి జనరల్ వారు అర్హులని , ఈనెల 26 లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకో వాలని ఎంపీడీవో తెలిపారు.

## అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు అండగా నిలుస్తామని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజ కవర్గం ఇన్చార్జ్ పత్తి చంద్రశే ఖర్ అంగన్వాడి అక్కచెల్ల మ్మల కు భరోసా ఇచ్చారు. మంగళవారం అంగన్వాడీలు నిర్వహించిన వంట వార్పు కార్యక్రమానికి జనసేన పార్టీ తరపున పత్తి చంద్రశేఖర్ తో పాటు బుక్కపట్నం పట్టణ ఇంచార్జ్ దాసరి శ్రీనివాసులు, పట్టణ కమిటీ సభ్యులు మన్సూర్ బోడపాటి సాయికుమార్ లారీల రాజు బుచ్చయ్య పల్లి రమేష్, జన సైనికులు తమ సంపూర్ణ సంఘీభావం తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను వైసిపి ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. ముఖ్యంగా మాత శిశువులకు పౌష్టికాహారం అందించి ఆరోగ్య సమాజ నిర్మాణ స్థాపనలో విశేష కృషి చేస్తున్న అంగన్వాడీల పట్ల ఈ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జనసేన టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటు కాబోయే ప్రజా ప్రభుత్వంలో అంగన్వాడీలకు సముచిత న్యాయం జరుగుతుందని పత్తి చంద్రశేఖర్ భరోసా ఇచ్చారు.

## మండల పూజకు విరాళం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : నల్లచెరువు మండల కేంద్రములోని నల్లగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వ హించే మండల పూజ, గ్రామ మహోత్సవంకు కదిరి వైకాపా నాయకులు పాల్యం సుధాకర్ తనవంతు విరాళంగా 15 వేలు అయ్యప్ప మాలదా రులకు అందించారు. దీక్షాదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## వృద్ధాశ్రమంలో దుప్పట్లు, పంపిణీ

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : క్రిస్మస్ సందర్భంగా కర్ణాటక నాగేపల్లి లోని కింగ్స్ చర్చ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు .క్రిస్మస్ పండగను పురస్కరించుకొని ముందస్తుగా మంగళవారం ఫాస్టర్ అరుణ్ కుమార్ సలోమిగారి ఆధ్వర్యంలో 20 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు పుట్టుక గురించి తెలిపి అనంతరం ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులు కొవ్వొత్తులను చేతపట్టుకొని ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ అజయ్,ఏంజెల్ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు చెల్లించాలి



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : ఉద్యోగ ఉపాధ్యాయులు ఆర్థిక బకాయిలు చెల్లించాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో ఏవో వెంకటనారాయణకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్ర రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ లు మాట్లాడుతూ, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతినెల 1వ తేదీన జీతాలు ఇవ్వాలని, ఉత్తర్వులు ఉన్నప్పటికీ రెండు సంవత్సరాలుగా ఆలస్యంగా జీతాలు జమ చేస్తున్నారన్నారు. పిఆర్‌సి ముందు పి ఆర్‌సి తర్వాత డి ఏ బకాయిలతో పాటు, జెడ్ పిసి ఎఫ్, ఏపీ జి ఎల్ఐ తదితర బకాయిలన్నీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తెచ్చిన ఫలితం లేదన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి దశలవారీగా ఉద్యమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈనెల 19 నుంచి ప్రారంభమైందని, 19న ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులకు వినతి పత్రాలు సమర్పిస్తామని, ఈనెల 27న తాలూకా, డివిజన్లలో ఆరు గంటలపాటు ధర్నాలు, జనవరి 3న జిల్లా కేంద్రంలో 12 గంటలపాటు ధర్నాలు, నిరసనలు జనవరి 7, 8 తేదీలలో 36 గంటల పాటు ధర్నా నిర్వహిస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు బూతన్న, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, నరేష్ కుమార్, నాయకులు నారాయణస్వామి, బాబు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## 21న ఉపాధ్యాయ సమస్యలపై సమావేశం




కదిరి టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర స్థాయిలో పుర పాలక సంఘ ఉపా ధ్యాయుల, దీర్ఘకా లిక సమస్యలు, పురపాలక పాఠశా లల సమస్య లపై జిల్లా స్థాయి సదస్సు 21న స్థానిక జిల్లా పరిషత్ బాలి కోన్నత పాఠశాలలో సదస్సు యుటిఎఫ్ నాయకులు తెలిపారు. ఈ సదస్సుకు యుటి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరుకా నున్నారని, మున్సిపల్ ఉపాధ్యాయులు, దీర్ఘకాలిక సమస్యల పైన చర్చిం చడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి జిల్లా నాయకు లు భూతన్న, అధ్యక్షులు జయచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ పాల్గొంటా రని, మునిసిపల్ ఉపాధ్యా యులు సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును విజయ వంతం చేయాలన్నారు. సత్యసాయి జిల్లా యుటిఎఫ్ కోశాధికారి డి. శ్రీనివా సులు. కార్యదర్శి చెన్నూర్ తాహెర్ వలి, కదిరి పట్టణ యుటి ఎఫ్ పట్టణ అధ్యక్షుడు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి భార్గవ, కాజా మొహియుద్దీన్ , జిల్లా కౌన్సిలర్ ఫయాజ్, పవన్ పిలుపునిచ్చారు.

## లోకేష్ పాదయాత్ర ముగింపు సభకు తరలిన తమ్ముళ్లు

నల్లమాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ గత కొన్ని రోజులుగా పాదయాత్ర నిర్వహిస్తున్న సభకు నల్లమాడ మండలం నుంచి అధిక సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లారు. యువ నేత నారా లోకేష్ ఉత్సాహంగా ఉరకలే స్తూ పాదయాత్ర కోసం నల్లమాడ మండలం నుంచి వివిధ గ్రామాల నుంచి తరలి వెళ్లారు తమ యువ నాయ కుడు చేపట్టిన పాద యాత్ర పూర్తి కావడం తో నాయకుల తరలి వెళ్లడం జరిగింది. ఈ పాదయాత్రకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నాయ కులు తరలి వెళ్లినట్లు పేర్కొన్నారు.

## ఘనంగా మారమ్మ, దుర్గమ్మకు జ్యోతుల ఉత్సవాలు..

రొళ్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రొళ్ల వద్రహట్టి గ్రామంలో మంగళవారం ఘనంగా మారమ్మ, దుర్గమ్మ కు జ్యోతుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి వివిధ పూలమాలతో ప్రత్యే కంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో బియ్యం పిండితో చేసిన చలిమిడిని జ్యోతు లుగా చేసుకొని వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకుకొచ్చి అమ్మవారికి అర్పించారు. ఈ ఉత్సవాల్లో రొళ్ల జడ్పిటిసి అనం తరాజు మండల కన్వీనర్లు నరసింహారెడ్డి,జెసిఎస్ కన్వీనర్ నాగేం ద్ర,కాంత రాజు నాగేష్ ఉపసర్పంచి రవికుమార్ పాల్గొన్నారు.



## విద్యుత్ అధికారులతో టెక్నికల్ డైరెక్టర్ సమీక్ష సమావేశం



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని విద్యుత్ డివిజన్ ఆఫీసు నందు డివిజన్ పరిధిలోని విద్యు త్ అధికారులతో మంగళ వారం ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (టెక్నికల్) ఎన్ వి సుబ్బరాజు సమీక్ష సమావేశం నిర్వహిం చడం జరిగింది. అలాగే కొకంటి క్రాస్ సబ్ స్టేష న్లు ఇన్స్పెక్షన్ చేయ డం జరిగింది. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని మెరు గైన విద్యుత్ సరఫరా విద్యుత్ వినియోగ దారులకు అందించా లని అధికారులకు ఆదేశించారు. విద్యుత్ సమస్యలను వినియో గదారులను 1912 టోల్ ఫ్రీ నెంబర్ తెలి యజేసి 24/7 తమ సమస్యలను పరిష్కరించుగలరు. ట్రాన్స్ఫా ర్మర్లు ఫెయిల్యూ ర్సు లేకుండా చూడాలని ఏదైనా అంతరాయం వచ్చిన వెంటనే ట్రా న్స్ఫార్మర్లు మార్చాలని ఆదేశించడం జరిగింది. విద్యుత్ బకాయిలు వసూలు చేయమన్నారు. సమావేశంలో డి ఈ తో పాటు విద్యు త్ ఏఈలు కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీలో ఐదు కుటుంబాల చేరిక

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి రూరల్ పరిధిలోని బందర్లపల్లి గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి కుటుంబంతోపాటు మరో నాలుగు కుటుంబాలు టిడిపి పార్టీని వీడి మంగళవారం పెద్దారెడ్డి సమక్షంలో వైసిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వైఎస్ఆర్సిపి కండువా కప్పి పార్టీని ఆహ్వానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ చేపడుతున్న రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ అభివృద్ధి కి ఆకర్షితులై పార్టీల చేరుతున్నట్లు తెలి పారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయ కులు కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన విం దులు కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాల్గొన్నారు.



## ఇంచార్జి ఎంపీడీవో సిద్ధారెడ్డి బాధ్యతలు స్వీకరణ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల ఇంచార్ ఎంపీడీవో సిద్ధారెడ్డిగా బాధ్య తలు స్వీకరిం చారు. ఇక్కడ పనిచే స్తున్న ఎంపీడీవో వరలక్ష్మి సెలవు పై వెళ్లడంతో కొత్తచెరు వులో పనిచేస్తున్న తన కు ఒడిసి ఎలా ఇన్చార్జిగా జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాను సారం విధులు నిర్వ హిస్తానని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం, కృషి చేస్తానని ఆయన తెలిపారు.



## లోకేష్ యువగళం ముగింపు సభకు తరలిన తమ్ముళ్లు



మడకశిర మేజర్ న్యూస్ : యువత రాష్ట్ర భవిష్యత్తును కాంక్షించి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభకు మాజీ ఎమ్మెల్యే ఈరన్న అనుచర గణం మంగళవారం విశాఖపట్నం జిల్లాలోని పోలిపల్లి కి బయలు దేరి వెళ్ళారు.ఈ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈరన్న వర్గం పార్టీ శ్రేణులు టిడిపి రాష్ట్ర వక్కలిగ సాధికార కమిటీ కన్వీనర్ పాండురంగప్ప, జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్రనరసింహ, మడకశిర మాజీ ఎంపీపీ అరుణ ఆదినారాయణ, కల్లుమర్రి ఎంపీటీసీ నగేష్, మాజీ ఎంపీటీసీ లింగరాజు, బాలు, శంకర్, లతో బయలు దేరి వెళ్లారు.

## కందిలో పంట కోత ప్రయోగాలు చేపట్టిన ఏవో

గార్లదిన్నె మేజర్ న్యూస్ : పి ఎమ్ ఎఫ్ బి వై ( ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన) క్రింద రెడ్ గ్రామ క్రాప కటింగ్ ఎక్స్పిరిమెంట్స్ (పంట కోత ప్రయోగాలు) మంగళవారం నిర్వహించారు . మండలం పరిధిలోని కనంపల్లి గ్రామము నందు ఖరీఫ్ 2023 వర్షాధారపు కంది లో పంట కోత ప్రయోగాలు మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ నిర్వహించారు . రైతు బి .యశ్వంత్ రెడ్డి పొలంలో చేపట్టడమైనది. అనంతరం ఆయన మాట్లాడుతూ... సర్వే నంబర్ 179-1 లో ఒక ఎకరానికి సుమారు 1 క్వింటల్ దిగుబడి నమోదు చేయడమైనది.సాధారణ దిగుబడి 3 నుండి 4 క్వింటల్స్ ఉండగా, కరువు పరిస్థితుల కారణంగా తక్కువ దిగుబడి వచ్చింది



మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో విఏ ఏ శాంతి, ఎస్బిఐ శివ , రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

రొళ్ల, మేజర్ న్యూస్ : అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను వెంటనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిష్కరిం చాలని అంగన్వాడీలకు మద్దతుగా ఆశా వర్కర్లు ,రొళ్ల బస్టాండులో అంగన్వాడీలు ప్రతి అంగళ్లకు తిరిగి బిక్షటన చేపట్టారు. మంగళ వారం ఈ సందర్భంగాతహసీల్దార్ కార్యాలయం ఎదుట అక్కడే వంటావార్పు చేశారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల ను వెంటనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిష్కరించాలని సమ్మె కు మద్దతుగా ఆశ వర్కర్లు తదితరులు మద్దతు తెలపడం జరిగింది. జిల్లా నాయకురాలు శ్రీదేవి. తాలూకా అధ్యక్షురాలు ఉషా. పద్మలు మాట్లాడుతూ సమ్మె ప్రాథమిక హక్కని, అయితే అంగన్వాడీలపై ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు బెదిరింపులకు పాల్పడడం సరి కాదన్నారు. పలు దఫాలుగా చర్చలు సఫలం కాని నేపథ్యంలోనే అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారనే పాలకులు గమనించాలని కోరారు. అంగన్వాడీలు అడుగుతున్నది గతంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల అమలు నేనని చెప్పారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు, పెన్షన్ అమలు చేయాలని, ఉద్యోగ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి సిపిఐ, సిపిఎం, ఎఐటియుసి, సిఐటియు, ఇతర రాజకీయ పార్టీలు, సంఘాల అండ ఉంటుందని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ ఐక్యంగా పట్టుదలతో పోరాడాలని పిలుపునిచ్చారు. బెదిరిఒపులకు



ఎవరూ లొంగొద్దన్నారు. ఇంటి తాళాలు పగలగొట్టిన వారిని దొంగలంటారని ప్రభుత్వం తన కార్యాలయాల తాళాలను తానే పగలు కొట్టుకోవడాన్ని ఏమంటారు రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞతకే వదిలేస్తామని వారు తెలిపారు. తెలంగాణ కంటే జీతం రూ 1.000 అదనంగా ఇస్తానని ఇచ్చిన హామీని జగన్మోహన్ రెడ్డి గుర్తు తెచ్చుకోవాలన్నారు. అంగన్వాడీలు ఎన్నో పోరాటాలు చేసి తమ సమస్యలను పరిష్కరించుకున్నారని.ఎన్నో ప్రభుత్వాల మెడలు వంచారని అన్నారు. ఇప్పటికైనా సానుకూలంగా స్పందించకుంటే వైసిపి పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ. కార్యకర్తలు వర్కర్లు. ఆశ వర్కర్లు కూడా మద్దతు తెలపడం జరిగింది.